# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 31 జూలై 2023


## గండికోటను సందర్శించిన రాష్ట్ర హైకోర్టు జడ్జీ



**జమ్మలమడుగు, జులై 30, ప్రభాతవార్త:**

గండికోటను ఆదివారం రాష్ట్ర హైకోర్టు జడ్జీ సోమయాజులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు జమ్మలమడుగు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవగుడి నారాయణరెడ్డి పూలబొకేను అందజేసి సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీనియర్ లార్ మురళీధర్‌రెడ్డి జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, సీఐ సదాశివయ్య పాల్గొన్నారు.

## మరుగుదొడ్డి గుంతలో కొండచిలువ

**దువ్వూరు, జులై 30, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని సి.బయనపల్లె గ్రామంలో ఊరి బయట ఉన్న మరుగుదొడ్డి గుంతలో సుమారు 20 అడుగులు పొడ వున్న కొండ చిలువ గ్రామస్థులకు కనిపించింది. మరుగు దొడ్డి గుంతలో కొండ చిలువ ఎప్పుడు పడిందో తెలియదు కానీ ఆదివారం అటు వైపు వెళ్తున్న ఓ వ్యక్తి గమనించి కొండ చిలువ ఉందనే విషయాన్ని గ్రామస్థులకు తెలిపాడు. సుమారు 10 రోజుల క్రితం గుంతలో పడి ఉంటుందని ప్రాణం ఉన్నా నీరసంగా ఉండడంతో పైకి రాలేక గుంతలోనే ఉంది. స్థానికులు బయటకు తీసేందుకు ప్రయత్నించారు. అయినా ఫలితం లేకపోవడంతో కొండ చిలువను గుంతలోనే వదిలేశారు. దాన్ని చూసేందుకు గ్రామస్థులు అధిక సంఖ్యలో గుమిగూడారు.

## నాగులచెరువు సుందరీకరణ పూర్తిస్థాయిలో జరిగేనా?




- రూ.1.40 కోట్లతో కిలోమీటరు అభివృద్ధి
- నాగులచెరువు చుట్టూ 5 కిలోమీటర్లు
- మరో రూ.2 కోట్లు వచ్చే అవకాశం
- రూ.7 కోట్లతో నాగులచెరువు సుందరీకరణ
- మిగిలిన రూ.4 కోట్లపై సందిగ్ధత?
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చొరవ చూపేనా?

**బద్వేలు, జూలై 30 ప్రభాతవార్త :**

పట్టణ నడిబొడ్డున ఉన్న నాగులచెరువు అభివృద్ధి పై కొన్ని రోజులుగా కొంత మంది నాయకులు, మీడియా విపరీతంగా ప్రచారం చేసి నాగుల చెరువును అభివృద్ధి చేయాలని లేకుంటే ఆక్రమణకు గురవుతుందని చెప్పడంతో ప్రభుత్వాల లో స్పందన వచ్చింది. ఈ స్పందన వల్ల నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయు క్తంగా అమృత్ పథకం క్రింద రూ.3.5 కోట్లు నిధులు నాగులచెరువు అభివృద్ధికి విడుదల అవుతున్నా వాటిలో రూ.1.40 కోట్లు మొదటగా నిధులు విడుదలై పనులు ప్రారంభమయ్యాయి. పూలబావి వీధి దగ్గర ఉన్న నాగులచెరువు గడ్డ దగ్గర నుండి అగ్రహారంకు వెళ్ళే గడియారం బావి వరకు దాదాపు కిలోమీటరు వరకు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. మొత్తం నాగుల చెరువు చుట్టూ 5 కిలో మీటర్ల మేర అభివృద్ధి చేయవలసి ఉండగా కేవలం ప్రస్తుతానికి కిలోమీటరు వరకు మాత్రమే అభివృద్ధికి శ్రీకారం చుట్టగా మరో రూ.2 కోట్లతో ఒకటిన్నర కిలోమీటరు వరకు అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుంది. మిగిలిన రెండున్నర కిలోమీటర్లు ఆక్రమణల మధ్య ఉన్న నాగులచెరువును అభివృద్ధి చేయాలంటే దాదాపుగా మూడున్నర కోట్లు ఖర్చయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతానికి అమృత్ పథకం క్రింద వచ్చిన మూడున్నర కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన మూడున్నర కోట్లు నిధులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చొరవతో వస్తే మాత్రం నాగులచెరువు సుందరీకరణ, ప్రజల చిరకాల కోరిక తీరుతుంది. ఎన్నో సంవత్సరాలుగా పట్టణ నడిబొడ్డున ఉన్న నాగులచెరువు ఆక్రమణలు కూడా పూర్తిగా తొలగిపోయి సుందరీకరణగా మారి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా నాగులచెరువు కనపడుతుంది. దీని కోసం వందల కోట్లు ఖర్చు అవసరం లేదు. అతి తక్కువ ఖర్చుతోనే బద్వేలు వాసులకు చిరస్మరణీయంగా నిలిచే ఒక మంచి అభివృద్ధి కార్యక్రమంగా చెప్పవచ్చు. దీని కోసం గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం అభివృద్ధి చేయాలని వాగ్దానం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నాయకులు ప్రజలకు మాట ఇచ్చారే గానీ హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు అనేకం. ఇటువంటి సమయంలో నాగులచెరువు అభివృద్ధికి ఒక అడుగు ముందుకు పడిందన్నట్లుగా అభివృద్ధి ప్రారంభమైంది. అయితే మిగిలిన రెండున్నర కిలోమీటర్లకు సంబంధించిన 3 కోట్ల 50 లక్షలు నిధులు వెచ్చిస్తే పట్టణం సుందరీకరణగా మారి నడిబొడ్డున ఉన్న నాగులచెరువును పట్టణ వాసులు చూసేందుకు గానీ, వెళ్ళేందుకు గానీ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఇచ్చే ఈ అవకాశాన్ని మన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ప్రత్యేక దృష్టితో చేస్తారా? లేక ఉన్న 3 కోట్ల 50 లక్షలతోనే పనులు చేసి అరకొర అభివృద్ధి చూపుతారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని చెప్పుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఒక్కటైనా కనపడితే ప్రజల్లో కూడా స్పందన ఉంటుంది. అలా కాకుండా తూతూ మంత్రంగా నాయకులు వ్యవహరిస్తే మాత్రం ప్రజల గుండెల్లో వ్యతిరేకత ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే ప్రజా ప్రతినిధుల తీరుపై ప్రజలు ఆగ్రహిస్తున్న తరుణంలో ఒక మంచి అవకాశంగా దీనిని భావించి నాగులచెరువు సుందరీకరణకు పాటుపడితే గొప్పగా చెప్పుకునేందుకు అవకాశం ఉంటుందని ప్రజలు అంటున్నారు. సుందరీకరణపై ప్రజలలో ఉన్న అపోహలు తొలగిపోవాలంటే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రత్యేక చొరవచూపి మిగిలిన మూడున్నర కోట్లు నిధులు తెస్తే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అంటున్నారు.

## సహకార వ్యవస్థలో సంస్కరణలు..!

### ప్రక్షాళనకు కేంద్రం సన్నాహాలు ..!! - బదిలీల నిర్వహణకు ముగ్గురితో కమిటీ...!!

**రాయచోటి, జూలై 30 ప్రభాతవార్త :**

సహకార వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది ఆ దిశగా అడుగులు వేస్తుంది దేశవ్యాప్తంగా సహకార సంఘాల పనితీరుకు ఒకే విధానం ఉండేలా నిర్ణయించింది. ఇందుకు సంస్కరణలు అమలులోకి తెస్తుంది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో( పిఎసిఎస్) పనిచేస్తున్న సీఈఓ ఉద్యోగులను బదిలీ చేయాలని నిర్ణయించింది మరోవైపు సొసైటీల కంప్యూటరీకరణ రాష్ట్ర అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెలలో ప్రాథమిక ప్రక్రియ పూర్తి చేసేం దుకు కసరత్తు ముమ్మరం చేశారు. ఉమ్మడి జిల్లాలో 72 కడప జిల్లాలో 47 అన్నమయ్య జిల్లాలో 25 ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాలు ఉన్నాయి. ఇందులో వివిధ కేడర్లలో ఉద్యోగులు పనిచేస్తున్నారు హెచ్ఆర్సీ పాలసీ అమల్లో భాగంగా బదిలీలు చేయాలని ప్రతిపాదన వచ్చింది అయితే దీనిని వ్యతిరేకిస్తూ కొంత మంది సొసైటీ ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. తర్వాత కేసు ఉపసంహరించుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. జీతభత్యాలు ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద చెల్లించే విధం గా స్పష్టమైన హామీ లభించిన తర్వాత సంస్కరణలు చేపట్టాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు సొసైటీలలో ఉద్యోగిగా చేరినప్పటి నుంచి పదవి విరమణ చేసే వరకు అందులోనే కొనసాగుతారు ఏళ్ల తరబడి ఒకే సొసైటీలో పనిచేయడంతో రాజకీయ ఒత్తిడి తో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సహకారంగ ప్రక్షాళనలో భాగం గా అందులో పనిచేస్తున్న సీఈవో ఉద్యోగులు తొలిసారిగా బదిలీ చేయడానికి రంగం సిద్ధమైంది ప్రస్తుతం బదిలీల కోసం సంఘాల జిల్లా కేంద్ర సహకార సెంట్రల్ బ్యాంక్ చైర్ పర్సన్ సీఈఓ డిసిఓ లతో ఓ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వ సంస్కరణలో భాగంగా బదిలీలు తప్ప నిసరిగా జరగనున్నాయి. దీంతోపాటు ఉద్యోగుల వేతనాల కోసం ఆప్కాబ్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, అజమాయిసీలో ప్రత్యేక నిధి ఏర్పాటు చేయనున్నారు త్వరలోనే హెచ్ఆర్ పాలసీ అమలు చేయనున్నారు హెచ్ఆర్ అమలయితే ఉద్యోగులకు పర్సనల్ లోన్ రెండు లక్షలు గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ రెండు లక్షలు అందనుంది అదేవిధంగా సిబ్బందికి పే స్కేల్ కూడా ఖరారు కానుంది. దీనివల్ల సొసైటీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉన్నట్లు బ్యాంక్ అధికార వర్గాలు చెబుతున్నాయి అలాగే సంఘాల్లో రికార్డులు మ్యానువల్ గానే నిర్వహిస్తున్నారు. రైతుల రుణాల మంజూరు నుంచి రికవరీల వరకు అన్ని సర్దుబాటుతో సరిపెట్టేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి వీటికి అడ్డుకట్ట వేసేందుకు ఇకపై సంఘాల లావాదేవీలన్నీ కంప్యూటర్ చేయాలని నిర్ణయించారు ఈ పనిని కోఆస్ట్ ఇండియా కు అప్పగించారు. కలెక్టర్ చైర్మన్ సీఈవో కన్వీనర్ డిసిఓ ఇస్కా న్ నాబార్డ్ నుంచి ముగ్గురితో జిల్లా స్థాయిలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు అయింది. ఇటీవల ఈ మేరకు సీఈఓ లకు శిక్షణ ఇచ్చారు. అనంతరం కార్యదర్శి బ్రాంచ్ పరిశీలకులు సొసైటీల సమగ్ర వివరాలను ఎస్ హెచ్ ఆర్( ఫస్ట్ గ్రౌండ్ రిపోర్ట్) అప్లోడ్ చేశారు ఇందులో సొసైటీ పేరు రిజిస్ట్రేషన్ నంబర్ పాలకవర్గం చిరునామా సిబ్బంది కంప్యూటర్ పరికరాలు వివరాలు పొందుపరిచారు. జిల్లా ఆడిటర్ బ్రాంచ్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలి పిఎసిఎస్ రైతులకు రుణ మంజూరు చేసిన రుణ వాయిదాలు చెల్లించిన నేరుగా రాష్ట్రస్థాయిలో అధికారులు తెలుసుకునేలా దస్త్రాలన్నిటిని కంప్యూటర్ చేస్తున్నారు. ఇవన్నీ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు వచ్చాయి చాలా చోట్ల ఇప్పటికే కంప్యూటరీకరణ పూర్తి కావచ్చింది. ఈ సంస్కరణల వల్ల దేశవ్యాప్తంగా రైతులు తీసుకున్న అప్పు చెల్లించిన బకాయిలు అన్ని వివరాలు పగడ్బందీగా ఉంటాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




### రూ. 2919 కోట్లు రుణాలు లక్ష్యం

ఉమ్మడి కడప అన్నమయ్య జిల్లాలో 2023 24 ఆర్థిక సంవ త్సరానికి 29 19 కోట్ల రుణాలను అందించడం జిల్లా కోపరేటివ్ సహకర బ్యాంక్ లక్ష్యంగా ఉన్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో దీర్ఘకాలిక స్వల్పకాలకు రుణాల కింద రూ.534 కోట్లు వ్యవసాయం సహా మిగిలిన రంగాలకు రుణాలు అందించే దిశగా సహకార బ్యాంకు ముందుకు వెళ్తున్నట్లు సంబంధిత అధికారి తెలిపారు ప్రస్తుత ఖరీఫ్ లో 500 కోట్ల రుణాలు అందించడమే ధ్యేయంగా వెళ్తున్నామని, ఇందులో వ్యవసాయ రుణాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో 72,000 మందికి వ్యవసాయ రుణాల అందించనున్నారు. కడప జిల్లాలో 52 880 మందికి అన్నమయ్య జిల్లాలో 17120 మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## భూ పంపిణీలో అర్హులకు న్యాయం జరిగేనా?

### - అర్హుల జాబితాపై రహస్యమెందుకు?

**సిద్దవటం, జులై 30, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో కొన్ని గ్రామ పంచాయతీలు సిద్దవటం హెడ్ క్వార్టర్‌కు 5 కి.మీ దూరంలో ఉండడంతో ఆ గ్రామ పంచాయతీలను అసైన్‌మెంట్ కమిటీ భూ పంపిణీలో పొందుపరచడం లేదు. మిగిలిన గ్రామ పంచాయతీలను అసైన్‌మెంట్ కమిటీలో పొందుపరచడం జరిగినా అర్హులకు భూ పంపిణీ ఫలాలు అందేనా అనే సందేహం లేకపోలేదు. ఇందుకు కారణం అర్హుల జాబితాను రహస్యంగా ఉంచడమే నిదర్శనమని చెప్పవచ్చు. అధికార పార్టీ వర్గీయులకే భూ పంపిణీలో భూములు దక్కుతాయని కొందరు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. సుమారు కొన్ని సంవత్సరాల నుంచి భూ పంపిణీ జరగకుండా ఉండి ప్రస్తుతం భూ పంపిణీలో అర్హులు ఎవరో అనర్హులు ఎవరో తెలియక లబ్ధిదారులు సంకోచంలో పడ్డారు. ఏది ఏమైనప్పటికీ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అర్హుల జాబితా బహిర్గతం చేయాల్సి ఉన్న అటు కాకుండా రహస్యంగా ఉంచా ల్సిన అవసరం ఏమున్నదని ఇతర మండల ప్రజలు రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అర్హుల జాబితా బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని దీనిపై ఉన్నతాధికారులు స్పందించి అసైన్‌మెంట్ కమిటీలోని భూ పంపిణీలో అర్హులు ఎవరు, అనర్హులెవరో జాబితాను అందరికీ తెలపాలిన అవసరం ఉంది.

## సేవకు మించిన సంతృప్తి మరోటి లేదు

### డిఎస్‌పి మహబూబ్‌బాషా



**రాయచోటి, జూలై 30 ప్రభాతవార్త :**

ప్రస్తుత సమాజంలో సేవకు మించిన తృప్తి మరొకటి ఉండదని ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే సేవ తత్వమును ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని రాయచోటి డిఎస్పి మహబూబ్ బాష ప్రజలను కోరారు. రాయచోటి పట్టణం ప్రతిభా జునియర్ కళాశాలలో మానవత సమావేశంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా డిఎస్పి మహబూబ్ బాషా మాట్లాడుతూ ఎటువంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా ప్రజాసేవ చేయడంలో మానవత ముందుందన్నారు మానవతా సేవలు వెలకట్ట లేని కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమం కోసం మానవత సేవలు అపూర్వమన్నారు ఉపాధ్యక్షులు సంచుల ఖాదర్ బాష, సెక్రెటరి రామానాయుడు అధ్యక్షతన నిర్వహించారు. రాయచోటి మానవత శాఖ చైర్మన్ అరమాటి శివగంగి రెడ్డి, కేంద్ర కమిటి సభ్యులు సహదేవ రెడ్డి, గౌరవ సలహాదారులు వెంకటరమణ, రిటైర్డ్ జడ్జి రెడ్డి కుమార్ చేతుల మీదగా డీఎస్పీ మహబూబ్ బాషాను గజమాలతో సత్కరిచంచి శాలువాతో సన్మానించి మాన వత మేమొంటోను అందజేశారు. సమావేశంలో శివగంగ రెడ్డి మాట్లాడుతూ .వైద్యం అందించి ప్రాణాలు కాపాడే డాక్టర్లు దేవుళ్ళు అయితే వారిని అత్య వసర సమయాలలో అంబులెన్స్ ద్వారా వైద్యశాలలకు చేర్పించే వారు కుడా దేవుళ్ళతో సమానమేనని అన్నారు .అదే విదంగా మానవత సంస్థ ద్వారా ఉచితంగా ఫ్రీజార్ బాక్స్, శాంతి రథం అంబులెన్స్ ల ద్వారా ఉచితంగా సేవలు చేస్తుండడం చాల హర్షణియమన్నారు. కేవలం సేవా కార్యక్రమాలే కాకుండా పర్యావరణాన్ని పెంపొందించేలా మొక్కలను నాటి వాటిని సంరక్షిం చడం. విద్యార్థులకు మానవత విలువల పట్ల అవగాహనతో పాటు విద్యను ప్రోత్సహిం చేలా కార్యక్రమాలను నిర్వహించడం ప్రసంశనియమన్నారు. దేశానికే రైతు వెన్నముక్క అటువంటి రైతన్నలను గుర్తించి వారికి సంస్థ తరపున సన్మానంతో పాటు నగదు ప్రోత్సహాకలను అందించి వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సంస్థకు ప్రత్యేకే అభినందనలు అన్నారు. భవిష్యత్తులో కుడా మానవత సంస్థ ద్వారా విరివిరిగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అందరి మన్నలు పొందా లని మనసారా కోరుకొంటున్నరన్నారు. కార్యక్రమంలో రెడ్డప్ప రెడ్డి ,డాక్టర్ ధరణి, మనోహార్ రెడ్డి, చిన్న, శ్రీధర్ రెడ్డి, నరసింహ రెడ్డి, ఆర్ వి రాజు, మురళి, మానవత కుటుంబ సభ్యులు హాజరయ్యారు .

## వ్యాపారుల మాయాజాలం...

## వినియోగదారుల జేబుకు చిల్లు

**రాయచోటి టౌన్, మే 30 ప్రభాతవార్త :**

దుకాణాల్లో విక్రయించే ప్రతి వస్తువుపై కూడా ఎం ఆర్ పి, ప్యాకింగ్ తేదీ, అడ్రస్, బరువు, తదితర పూర్తి వివరాలు ఉండాలి. కానీ కొన్ని వస్తువులపై అలాంటి వివరాలు ఉండడం లేదు. అలాగే ఎలక్ట్రానిక్ కాటాలను ఏడాది కోసారి సర్టిఫైడ్ అధికారులు వచ్చి తనిఖీ చేయాల్సి ఉంది. అనంతరం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్లు సర్టిఫై చేస్తారు అలాగే అడ్డకాటాలకు వాటికి వినియోగించే కిలో నుంచి 50 గ్రాముల ఇనుపకుండ్లకు ప్రతి రెండేళ్లకోసారి ముద్రలు ఎంచుకోవాల్సి ఉంది. కానీ ఆ దిశగా చాలా చోట్ల జరిగిన దాఖలాలు లేవు దీంతో వినియోగదారులు తూకా లలో దగాకు గురవుతూనే ఉన్నారు. ఒక వినియోగదారుడు మార్కెట్‌కు వచ్చి కిలో టమోటాలు కొనుగోలు చేయగా అయితే అవి కిలో ఉండవని ఆయనకు అనుమానం వచ్చి తనకు తెలిసిన దుకాణంలో కాటా వేయించగా టమాటాలు 850 గ్రాములు మాత్రమే ఉండడంతో అవాక్కయ్యాడు. ఇంకొక వినియోగదారుడు పండ్ల దుకాణానికి వెళ్లి కేజీ ఆపిల్ కొనగా ఈయన కూడా అనుమానంతో వాటిని పక్కనే ఉన్న మరో దుకాణంలో కాటా వేయించగా 750 గ్రాములు ఉన్నాయి బియ్యం బస్తాల కొనుగోలు విషయంలో కూడా వినియోగదారులను కొందరు వ్యాపారులు మోసం చేస్తున్నారు. 25 కిలోల బియ్యం ఉండాల్సిన బస్తాలో కొన్ని దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా 22 లేదా 23 కిలోలుగా ప్యాక్ చేసి వాటిని 25 కిలోలుగా చూపుతూ ఘరానా మోసానికి పాల్పడు తున్నారు. ఫలితంగా వినియోగదారులు ఒక బస్తాపై 120 రూపా యలు వరకు నష్టపోతున్నారు పెట్రోల్ బంకుల్లో ఘరానా మోసం, సున్నా చూడండి అంటారు ఆ తర్వాత వచ్చేది ఒకటి కాదు 6 లేదంటే 8 అక్కడే అసలు తేడా ముందు గానే డీజిల్ మిషన్లలో సర్దుబాటు చేస్తారు అంతే ముందు సున్నానే కనబడుతుంది. ఆ తర్వాత వచ్చే అంకె మాత్రం వేగంగా వెళ్ళిపోతుంది. ఈ విధంగా అన్నమయ్య జిల్లా లోని కొన్ని పెట్రోల్ బంకులు మోసానికి పాల్పడుతున్నాయి ఉదాహరణకు నూరు రూపాయలు పెట్రోల్ వాహనంలో భర్తీ చేయాలంటే సున్నా తర్వాత ఎనిమిది నుంచి అంకెల ప్రారంభమవుతాయి. చివరిగా 85 నుంచి 100 వరకు సంఖ్యలు స్పష్టంగా కనిపిస్తాయి ఒక్కో బంకుల్లో ఒక్కో అంకె కనిపిస్తుంది. దీనివల్ల లీటర్ పెట్రోల్ పోయిస్తే అంతకంటే తక్కువగానే వాహనంలో భర్త అవుతుంది. తూనికల కొలతలు అధికారులు తనిఖీలు చేసినప్పుడు ఇటువంటి మోసాలు బయట పడు తుంటాయి డీజిల్ మిషన్ల లో అంకె లు స్పష్టంగా కనిపిస్తున్న ఆ మేరకు డీజిల్ మాత్రం రాదు. వినియోగదారులు మోసపోతున్నాడు వీటిపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తూతూ మంత్రంగా చేస్తున్నారని వినియోగ దారుల నుంచి ఆరోపణలు ఉన్నా యి. ఇకనైనా తూనికల కొలతల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వ హించి వినియోగదారులకు సక్రమంగా సేవలు అందేలా కృషి చేయాల్సి ఉంది.



## జనావాసంలోకి వచ్చిన కొండచిలువ

**కొండాపురం, జూలై 30, ప్రభాతవార్త ః**

కొండాపురం మండలంలోని ముచ్చుమర్రి పునరావాస కేంద్రంలోని జనావాసంలోకి ఆదివారం ఒక పెద్దకొండచిలువ రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రజలకు కేటాయించిన స్థలం అడవి ప్రాంతం కావడంతో విషసర్పాలు తిరుగుతూ ఉన్నాయి. స్థానికులకు చెందిన పశువులను కాటువేసి చంపుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాముల భారి నుండి తమను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.





గాలివీడులోని గరుగుపల్లెలో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు

వార్త IVవ పేజీలో

## రెండు రేషన్ సరుకుల పంపిణీ వాహనాలకు నిప్పు పెట్టిన దుండగులు

**పోరుమామిళ్ల జూలై 30, ప్రభాతవార్త**



కడప జిల్లా పోరుమామిళ్ల మండల రెవెన్యూ కార్యాలయం ఆవరణంలో నిలిపి ఉన్న రెండు రేషన్ సరుకుల పంపిణీ వాహనాలకు నిప్పు పెట్టిన దుండగులు. ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో తాసిల్దార్ ఆవరణంలో దట్టమైన పగలు రావడంతో స్థానికులు గమనించి వాహనాలకు నిప్పు పెట్టినట్లు ఫైర్ సిబ్బందికి తెలియజేయగా, వారు మంటలను అదుపు చేయడం జరిగింది. చేరుకున్న పోరుమామిళ్ల సురేష్‌రెడ్డి పరిస్థితిని సమీక్షించారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు .


గురుకుల గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి IIలో

విపక్ష నేత చంద్రబాబు వైఖరి సరికాదు : వైసిపి IIలో

# సోనుసూద్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదానం

గాలివీడు జులై 30, ప్రభాతవార్త



స్థానిక గాలివీడు గేటు వద్ద ఆదివారం రోజున సోనూసూద్ జన్మదినం సందర్భం గా మెడికల్ స్టోర్ బాబ్జి అంబులెన్స్ డ్రైవర్ రామాంజులు ఆధ్వర్యంలో కసిరెడ్డి వెంకట శివారెడ్డి, అమీన్ చేతుల మీదుగా మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు, ఈ సందర్భంగా కసిరెడ్డి వెంకట శివారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో యువ కులు ఇలాంటి మంచి పనులు చేయడం చాలా ఉత్తమమైన పని అని అదే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేయ డం లో మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,సేవా దృక్పథంతో పనిచేసే యువ కిశోరాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన తెలియ జేశారు. అమీన్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కులమతాలు తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమంలో పాల్గొని మంచి పనులు చేసే వారిని అభినందిస్తూ ముందుకెళ్లాలని ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని ఈ కార్యక్రమం చేపట్టిన అంబులెన్స్ రామంజులు, మెడికల్ స్టోర్ బాబ్జీలను అభినందించారు, ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలి

## ఎఐటియుసి రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

రాయచోటి జులై 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో విద్యుత్ ఉద్యో గుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం .సాంబశివ డిమాండ్ చేశారు. రాయచోటి పట్టణం ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం విద్యుత్ ఉద్యోగుల ఆందోళనలకు సంఘీభావంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సదస్సు జరిగింది. కార్యక్రమంలో ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ... విద్యుత్ రంగ ఉద్యోగుల సమస్యల్ని యజమా న్యాలు, ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నా యన్నారు. 85వేల మంది ఉద్యోగులు ఉండాల్సి ఉం డగా కేవలం 50వేల ఉద్యో గులతో పనిచేయించుకుంటున్నారని తెలిపారు. దీంతో పనిభారం పెరిగి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా ప్రభు త్వం స్పందించడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు కొత్త పీఆర్సీలోనైనా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగు లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్‌ను మార్కెట్ సరుకుగా మార్చే కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల ప్రయత్నాలను ఉద్యోగులు తీవ్రంగా నిరసించాలని కోరారు. విద్యుత్ సంస్క రణలకు తీవ్ర ప్రతిఘటన రావడంతో దొడ్డిదారిన స్మార్ట్ మీటర్లను ప్రవేశపెడు తున్నాయని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను ప్రవేశపెడితే విద్యుత్ రంగంలో మీటర్ రీడింగ్, బిల్లింగ్ చేసే ఉద్యోగులు వుండరని తెలిపారు. స్మార్ట్ మీటర్ల ద్వారా అదాని, అంబానీలకు రూ 2.06 లక్షల కోట్ల కాంట్రాక్టును కేంద్రం ఇస్తోందన్నారు. ఏడు వందలకు లభించే విద్యుక్ మీటర్ల స్థానే ఏడెని మిది వేలు ఖర్చు చేసి స్మార్ట్ మీటర్లు ఎందుకు పెట్టుకోవాలో ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కోరారు. విద్యుత్కు డిమాండ్ ఉన్న సమయంలో ఎక్కువ చార్జీలను వసూలు చేసేందుకే ఈ స్మార్ట్ మీటర్లను కేంద్రం ప్రవేశపెరుతోండన్నారు. ఆంధ్ర ప్రదేశ్లో ఇటీవల యూనిట్ విద్యులకు రూ.17.80లు చెల్లించారని, ఆ రేటును రూ.50లకు తీసుకెళ్లేందుకు కూడా వెనుకాడరని అన్నారు. విద్యుత్ సంస్కరణలను దొడ్డిదారిన అమలు పరిచే ఈ స్మార్ట్ మీటర్లను ఉద్యోగులంతా ప్రతి ఘటించాలని కోరారు. రాష్ట్రంలో ట్రాన్స్‌కో, జెన్కో డిస్కమ్‌లో పని చేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కిష్టప్ప, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సుదీర్ కుమార్, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీ నర్ నాగేశ్వరి, ఏపీ గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసి యేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి సలీం భాష, ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య ఏఐ టీయూసీ జిల్లా నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు

# కంటిచూపు పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

## డిఎస్‌పి వివన్‌కె చైతన్య

రాజంపేట అర్బన్, జులై 30 ప్రభాతవార్త



ప్రతిఒక్కరు కంటిచూపు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని రాజంపేట డిఎస్‌పి వివన్‌కె చైతన్య అన్నారు. మానవులు శరీరంలో ప్రధాన అవయవాల్లో కళ్ల ఎంతో ప్రధానమైనవని ఆయన పేర్కొన్నారు. ఆదివారం రాజం పేట వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటివైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీ క్లబ్ ఉచితంగా కంటివైద్య శిబిరం ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ఉచిత వైద్యశిబిరాలు పేదలకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. వాసవీక్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు గుర్తించిన వారికి తిరుపతిలోని అరవింద్ ఐ కేర్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయిస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకునే వారు ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సి న అవసరమే లేదని అంతా తామే భరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రతినిధులు నవీన్ కుమార్, లక్ష్మీ నారా యణ, యశ్వంత్, రవికుమార్, జగన్, యశ్వంత్‌కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గ్రంధే సత్యం పాల్గొన్నారు.

# ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు

## – కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్

కడప వైద్యవిభాగం, జులై 30, ప్రభాతవార్త:



నిత్యావసర ధరలు, కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయని దీంతో ప్రజలు ఏమీ కొనేటట్లు, తినేట్లు లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మార్కెట్‌ను పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.20 ఉన్న టమోటా ధర ఒక్క సారిగా రూ.200 కు దగ్గర కావడంతో ఒక్క టమోటానే రూ.200 అయితే ఇక ప్రజలు ఏమి కొనగలరని ఆవేదన వ్యక్తం చేశారు. టమోటాలు కొనలేక ప్రజలు చింతపండు వాడు తున్నారని వాపోయారు. కూరగాయల ధరల పెరుగుదలపై ఆలోచించే నాథుడే కరవయ్యాడని ప్రజల కష్టాలు తీర్చాని ఆయన కోరారు. మన రాష్ట్రాల్లో పండిన పంటను అంతా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడం వల్ల విపరీతంగా టమోటా ధర పెరిగిపోయి ఏమి తినాలో, ఏది కొనాలో తెలియక ఇబ్బందులతో సతమతమవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలన్నారు.

# అరుళయ్య మహనీయుడు

## – విశాఖపట్నం అగ్ర పీఠాధిపతులు బిషప్ మల్లవరపు ప్రకాష్

కడప వైద్యవిభాగం, జులై 30, ప్రభాతవార్త:



కడప కథోళిక గురుపీఠంలో అరుళయ్య ఎనలేని సేవలు చేశారని, విశాఖ పట్నం అగ్ర పీఠాధిపతులు రెవ డా.బిషప్ వల్లవరపు ప్రకాష్ అన్నారు. ఆదివారం కడప సెయింట్ మేరీస్ కెథడ్రల్ చర్చి మరియాపురంలో బిషప్ ఆయన 25వ వసంతాల సిల్వర్ జూబ్లీ సందర్భంగా ప్రత్యేక ప్రార్తనలు చేశారు. అనంతరం అరుళయ్య తండ్రి 20వ వర్ధంతి సందర్భంగా, శాంతి సేవా సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ రచించిన పుస్తకాన్ని ఆయన గురువులతో ఆవిష్కరించారు. ఈ చిన్ని పుస్తకంలో అరుళయ్య జీవిత చరిత్ర మొత్తం ఇమిడి ఉందన్నారు. కార్యక్రమంలో మేత్రాసన కోశాధికారి పెండ్లికట్ల దేవదాస్, ఎంపీ ఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ బాలరాజు, సెయింట్ జోసెఫ్ పాఠశాల డైరెక్టర్లు ఫాదర్ ఆరోగ్య స్వామి, సుధాకర్, పాస్టరల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ వరప్రసాద్, ఆరోగ్యమాత, నిర్మలా కాన్వెంట్, జేఎంజే, క్రీస్తు జ్యోతి అమ్మగార్లు, సొసైటీ కార్యదర్శి మోహన్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# గురుకుల గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



కడప ఎడ్యుకేషన్, జులై 30, ప్రభాతవార్త:

కడప టెలికాంనగర్‌లో ఉన్న గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 3వ తర గతి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 57 మంది విద్యార్థులు చదువుకుం టు న్నారని ఈ విద్యా సంవత్సరం ప్రారంభించి రెండు నెలలు కావస్తోందని కానీ పాఠశాలలో ఫిజికల్ సైన్స్, హిందీ సబ్జెక్టులకు టీచర్లు లేరని విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోందని తక్షణమే వారికి టీచర్లను నియమించాలని ఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. అక్కడ తరగతి గదులలో 7, 9 తరగతులలో డిజిటల్ క్లాస్ రూంలలో ఫ్యాన్లు లేవని, వసతి గృహంలో (డార్మెటరీ)లో కూడా కొన్ని రూంలలో ఫ్యాన్లు లేవని కావునా వారికి తక్షణమే ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన గురుకుల బాలుర పాఠశాలకు పక్కా ప్రభుత్వ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. అక్కడ చదువుకునే విద్యార్థులకు 3, 4 తరగతులకు ప్రభుత్వం నెలకు రూ. 1150, 5 నుంచి 10 తరగతుల విద్యార్థులకు నెలకు రూ.1400 మాత్రమే మెస్ ఛార్జీలు ఇస్తున్నారని పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలని పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్ ఛార్జీలను తక్షణమే విడు దల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే గిరిజన సంక్షేమ శాఖామంత్రి చొరవ తీసుకొని భర్తీ చేయాలని విద్యార్థుల సంక్షేమానికి తోడ్పాడాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ వైఎఫ్ నగర నాయకులు తరుణ్, షాబాద్, సమద్ పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి



కడప ఎడ్యుకేషన్, జులై 30, ప్రభాతవార్త:

ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని కార్యక్రమానికి ముఖ్య వక్తగా వచ్చిన విభాగ్ సహ ప్రచార ప్రముఖ్ సంజీవరెడ్డి సూచించారు. ఆపస్ కార్యకర్తలు నీతి, నిజాయితీ, నిబద్ధతతో పని చేస్తూ పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడం, దేశభక్తి నిర్మాణం చేయడం, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ఆదర్శంగా ఉండి ఈ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా పర్యటనా కార్యకర్తగా వచ్చిన రాష్ట్ర సహ కోశాధికారి కృష్ణార్జునరెడ్డి మాట్లాడుతూ అపస్ సంఘ బాధ్యులు సమస్యలు తీర్చడంలో రాష్ట్ర, జిల్లా శాఖలు ముందు వరసలో ఉన్నాయని పీఆర్ సీడీపీ బకాయిల విషయంలో అధికారులతో, ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుపుతుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమం ఏపీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహా అధ్యక్షులు రామమోహన్‌రెడ్డి, కార్యదర్శి సుబ్బరాయుడు, ఎరుకల రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, సుదాకర్‌రెడ్డి, బాలకృష్ణుడు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలలో ఎయిడ్స్‌పై అవగాహన

తంబళ్లపల్లె, జులై 30, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాల పరిధిలోని మారుమూల గిరిజన తాండాలలో హెచ్ఐవీ, టీబీ, సుఖ వ్యాధులపై రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో కీషి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు జరి గాయి. ఆదివారం వడ్డివంక తాండాలో కృషి సంస్థ ప్రాజెక్టు మేనే జర్ శ్రీనివాస్ సుఖ వ్యాధులు ఎలా సంక్రమిస్తాయి, వ్యాధి లక్షణాలు నివారణ మార్గాల గురించి గిరిజనులకు కూలంకషంగా వివరించారు. అనంతరం క్యాన్సర్, హెచ్ఐవీ స్క్రీనిం గ్పై అవగాహన చేసి వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కృషి సంస్థ సభ్యులు జగదీష్, ఓఆర్‌డబ్ల్యూ కళావతి, సావిత్రి, ఎంఎల్ఎసీలు కీర్తి, కవిత, పీఈలు శ్రీదేవి, సునీత, ఆశా కార్యకర్త, వెంకట రమణమ్మ, గిరిజనులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన చిన్నారులు..

కడప కార్పొరేషన్, జులై 30, ప్రభాతవార్త:



శిల్పారామంలో చిన్నారుల సాంస్కృతిక నృత్యాలు వీక్షకులను అలరించాయి. ఆదివారం కడప శిల్పారామంలో శిల్ప కళావేదికపై మిస్సా మూవీ పద్మాకర్ బృందం ప్రతిభను కనబరిచారు. చిన్నారులు సినీ గీతాలకు నృత్య ప్రదరశనలు చేశారు. శిల్పారామం పర్యవేక్షణాధికారి శివప్రసాద్‌రెడ్డి సాంస్కృతిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# విపక్ష నేత చంద్రబాబు వైఖరి సరికాదు

## – వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్..

కడప కార్పొరేషన్, జులై 30, ప్రభాతవార్త:



సాగునీటి ప్రాజెక్టులను విస్మరించి దొంగే దొంగ అన్న రీతిన ప్రతిపక్ష నేత చంద్రబాబు వైఖరి ఉందని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. ఆదివారం కడప మారుతీనగర్‌లోని తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా రాయలసీమకు ద్రోహం చేశారని విపక్ష నేత చంద్రబాబు మాట్లాడడం దారుణ మన్నారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టులను ఒకేసారి చేపట్టి 80శాతం పనులను పూర్తి చేశారన్నారు. ఆయన తరువాత అధికారంలో ఉన్న కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. వైఎస్ఆర్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల క్యూసెక్కులకు పెంచడం వల్లే నేడు రాయలసీమలో ప్రాజె క్టులకు నీరు వస్తోందన్నారు. అప్పట్లో దీన్ని అడ్డుకోవడానికి చంద్రబాబు చేయని ప్రయత్నం లేదన్నారు. చంద్రబాబు రాయల సీమలో పుట్టినప్పటికీ ఈ ప్రాంతానికి ఎటువంటి మేలు చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ నిర్ణయాల వల్లే గండికోటలో ఎన్నడూ లేని విధంగా 26 టీఎంసీలు నిల్వ ఉంచారన్నారు. ఎన్నికలు వస్తున్నాయని రాయల సీమపై చంద్రబాబు ప్రేమ వలక బోస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు ఆయన మాటలు ఎప్పటికీ నమ్మరన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు ఫవాజ్‌కాన్, పార్టీ నాయకులు ఆరీఫ్ పాల్గొన్నారు.

# ఐదుగురు జూదరులు అరెస్టు

దువ్వూరు, జులై 30, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సి.బయనపల్లె గ్రామంలో జూదం ఆడుతున్న ఐదు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1500 నగదు స్వాధీనం చేసు కున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి త్వరలో మైదుకూరు కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

# మొహరం ఉత్సవాలలో పాల్గొన్న టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, జూలై 30ప్రభాతవార్త:



శనివారం రాత్రి నియోజకవర్గంలోని చిన్నమండెం మండలం, చిన్నమండెం టౌన్‌లో జరిగిన మొహరం (పీర్ల) పండుగ ఉత్స వం సందర్భంగా ముస్లిం, హిందు సోదరుల ఆహ్వానం మేరకు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గంధపు పీరుకు చదివింపులు చేసి మొక్కుకొన్నారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డికి ఘనస్వాగతం పలికి, మండలంలోని యువకులు, నాయకులు, కార్యకర్తలు కలసి ఊరేగింపుగా పీర్ల మకానికి తీసుకెళ్లారు. మకాన్ సభ్యులు దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివయ్యనాయుడు, అంజి, శంకర, శ్రీనాథ్, రంతుల్లా, గజ్జల శ్రీను, సిద్దయ్య, శివయ్య, రియాజ్, సుధాకర్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ హయాంలోనే రాజంపేటకు తీవ్ర అన్యాయం

## మేడా విజయశేఖర్‌రెడ్డి

రాజంపేట అర్బన్, జులై 30 ప్రభాతవార్త

వైసిపి హయాంలో రాజంపేట నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే సోదరుడు మేడా విజయశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. పట్టించుకునే నేతలు లేకనే ఈ పరిస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక హరిత హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గానికి అన్నివిధాల అన్యాయం జరిగినా అధికారపార్టీలో పట్టించుకునే దిక్కు లేదన్నారు. జిల్లా కేంద్రం, మెడికల్ కాలేజి పోయినా ప్రశ్నించే దిక్కు లేదన్నారు. జిల్లా కేంద్రం పోయిన నేపథ్యంలో తనవంతుగా జిల్లా కేంద్రం కోసం జాయింట్ యాక్షన్ కమిటి ద్వారా పోరాటం చేశామన్నారు. తెలుగుదేశంపార్టీ సిద్దాంతాలు, విధానాలు నచ్చినందువల్లే ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును కలవడం జరిగిందన్నారు. త్వరలోనే తెలుగుదేశంపార్టీలో చేరనున్నట్లు తెలిపారు. రాజంపేటను అభివృద్ధి చేసేవరకే ప్రజలు మద్దతు పలకాలని కోరారు. మాటలు చెప్పేవారిని నమ్మవద్దని, నమ్మకం ఉంటేనే గెలిపించాలని కోరారు. రాజంపేటకు జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజ్, నందలూరులో ఆల్విన్ పరిశ్రమ స్థానంలో మరొక పరిశ్రమ ఏర్పాటు, నందలూరులో రైల్వే పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తామన్నారు.

# మొహరం వేడుకల్లో అపశృతి

## గాయపడిన వ్యక్తిని రక్షించిన వాలంటీర్

రైల్వేకోడూరు రూరల్, జులై 30 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని కొత్తపల్లె తురక పల్లె వద్ద గత రాత్రి మొహరం పండుగ సందర్భంగా కల్లూరు బాషా గుండంలో పడి తీవ్రంగా గాయపడ్డ సందర్భంలో అదే గ్రామానికి చెందిన వాలంటీర్ చాపల సురేష్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గుండంలో పడిపోయిన బాషాను ఒక్కసారిగా గుండం నుండి లాగేసిన సందర్భంగా వాలంటీర్‌కు రెండుకాళ్లు పూర్తిస్థాయిలో కాలిపోయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన నిరుద్యోగుల సంఘం నాయకులు, బాషా, వైసిపి నాయకులు ప్రతాప్‌రెడ్డిలు పరామర్శించి బాధితుల ఇరువురిని తిరుపతి ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించినట్లు వారు తెలిపారు. ఏది ఏమైనప్పటికి మొదటిసారిగా గుండంలో తిరుగుతూ ప్రమాదవశాత్తు గాయపడిన వారు మొదటివారు వీరే.

# ఘనంగా మొహరం వేడుకలు

చాపాడు, జులై 29 ప్రభాతవార్త



దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ, ధర్మసంస్థాపన, దైవప్రసన్నత్ ధ్యేయంగా సాగిన సమరంలో పొందిన వీరమరణం త్యాగానికి గుర్తుగా, మతసామరస్యాలకు ప్రతీకగా జరుపుకునే పండుగలలో మొహరం ముఖ్యమైనది. మొహరం పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా చాపాడు. ఖాదర్ పల్లి. అన్నవరం. కేతవరం గ్రామాలలో ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గత ఐదు రోజుల నుండి ఆయా గ్రామ చావిడి ల వద్ద పీర్లను నిలిపి ఎదురుగా అగ్నిగుండాలను ఏర్పాటు చేసి, భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, శనివారం రాత్రి అగ్నిగుండం ప్రవేశం అనంతరం ఆదివారం పీర్లను నదికి తరలించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున డప్పు వాయిద్యాలు బాణసంచా పేల్చుతూ, రంగులు చల్లుకుంటూ, వివిధ వేషధారణలతో భక్తిశ్రద్దలతో పీర్లనునదికి తీసుకెళ్లారు. పీర్ల మెరమణి సందర్భంగా పెద్ద ఎత్తునజనాలు తరలివచ్చారు.

# రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తా

గాలివీడు, జూలై 30 ప్రభాతవార్త :



రెడ్డి కమ్యూనిటీ అభివృద్ధికి వారి సంక్షేమానికి కృషి చేస్తానని రెడ్డి కమ్యూనిటీసొసైటీ మండల కన్వీనర్ పేద్దు దేశ ద్వారకనాథరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర రెడ్డి కమ్యూనిటి డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర రెడ్డి గారిచే మండల రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ కన్వీనర్ గా పేద్దు దేశ ద్వారకనాథరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రెడ్డి సంఘాలను కలుపుకొని వారిని సమన్వయం చేసుకుంటూ రెడ్డి జాతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారి అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – వైద్యాధికారి చిన్నరెడ్డప్ప

కలికిరి, జులై 30, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడికుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.చిన్నరెడ్డప్ప పేర్కొన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ప్రసఉత్త వర్షాకాల పరిస్థితుల్లో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో అంటువ్యాదులపై సర్వే కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వైరల్ ఫీవర్ వచ్చే అవకాశాలు నీటి మార్పు వల్ల ఇతరత్రా వ్యాధులు కూడా సోకే ప్రమాదం ఉందన్నారు. తరచుగా వ్యాధుల బారిన పడితే వెంటనే ప్రభుత్వ వైద్యాధికారిని సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలన్నారు. రక్తపరీక్షలతో పాటు ఇతర పరీక్షలు కూడా ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటి పరిసరాలలో మురికి కుంటలు లేకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు పెరిగే అవకాశం ఉందని ప్రజలు దోమతెరలు వాడుకుంటే మంచిదని సూచించారు.

# శ్రీవారి ఆలయానికి వింజామర్సు బహూకరణ

బద్వేలు అర్బన్, జూలై 30

ప్రభాతవార్త :



పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయానికి శ్రీ రామకృష్ణ మెడికల్ స్టోర్ యజమాని కుప్పం సుధాకర్, సతీమణి దాక్షాయణిదేవి కుటుంబ సభ్యులు స్వామివారికి వింజామర్సును ఆలయ అర్చకులు వీరేశాచార్యులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరేశాచార్యులు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారికి ప్రీతికరమైన వింజామర్సు సేవ చేయుట కొరకు అడగగానే కుప్పం సుధాకర్ ముందుకొచ్చి వింజామర్సును దేవాలయానికి బహూకరించడం సంతోషకరం అన్నారు. ఆలయ అభివృద్ధికి మరి కొందరు ముందుకొచ్చి కృషి చేయాలని కోరారు. వారికి స్వామివారి కరుణ కాటాక్షలు ఎల్లవేళలా ఉండాలని వారి కుటుంబ సభ్యులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉచిత మెగా వైద్యశిబిరానికి తరలివచ్చిన జనం

ఖాజీపేట, జూలై 30

ప్రభాతవార్త



ఖాజీపేట మండలం కె.సుంకేసుల గ్రామంలో ఆదివారం నాడు నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి జనం తరలివచ్చారు వివరాల్లోకి వెళితే మైదుకూరు కి చెందిన యస్.యల్.ఆర్ హాస్పిటల్ వారు ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి సౌజన్యంతో సుంకేసుల ఆంజనేయస్వామి గుడిదగ్గర మెగావైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. హాస్పిటల్ వ్యవస్థాపకులు డా.మూలె రామ అనిల్ కుమార్ రెడ్డి మరియు ఆయన సిబ్బంది ఉదయం 7 గంటలనుండే రోగులకు పరీక్షలు నిర్వహించారు. దాదాపు 200 మందికి పైగా రోగులకి షుగర్, బి.పి, ఈ.సి.జి, సి.బి.పి, ఎ.ఈ.సి పరీక్షలు అవసరమైన వారికి లిపిడ్ ప్రొఫైల్, ఒక్కొక్కరికి రూ. 1500 విలువైన పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన మందులు ఉచితంగా ఇచ్చారు. ఈ సందర్భంగా డా. రామ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించటం అదృష్టంగా భావిస్తున్నానని , భవిష్యత్తులో సైతం ఇలాంటి ఉచిత మెగా వైద్యశిబిరాలని ఏర్పాటు చేసి ప్రజలకి కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తామని తెలిపారు.

# జగన్‌ది కొంపలు కూల్చే ప్రభుత్వం



రాయచోటి, జూలై 30 ప్రభాతవార్త :

జగన్ ప్రభుత్వం కొంపలు కూల్చే ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి సుండుపల్లె రోడ్డు విస్తరణ సందర్భంగా ప్రభుత్వం జెసిబి లతో కూల్చివేసిన పేదల ఇళ్ల శిధిలాలను కాంగ్రెస్ పార్టీ రాయచోటి కన్వీనర్ ఎస్ అల్లా బకాష్( సీఎల్పీ) ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా రాయచోటి సుండుపల్లి రోడ్డు కు ఇరుపక్కల ప్రజలు పక్కా ఇల్లు సొంతంగా నిర్మించుకొని జీవిస్తున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ,నష్టపరిహారం ఇవ్వకుండా, ముందస్తు సమచారం ఇవ్వకుండా తెల్లవారుజామున జెసిబి లతో వచ్చి ఇల్లు కూల్చి వేస్తున్నట్లు బాధితులు కాంగ్రెస్ నాయకుల కు మొరపెట్టుకున్నారు. ఇంత దౌర్జన్యమా ,రౌడీయిజమా అని తులసి రెడ్డి ఆశ్చర్య వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ కార్యక్రమం మంచిదే కానీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా నష్టపరిహారం ఇవ్వకుండా ఇల్లు కూల్చివేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు. వెంటనే బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కడప జిల్లా జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడుతున్నారని నష్టపోతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లేక వస్తే రైతులతోపాటు ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండి గౌస్ , సోషల్ మీడియా చైర్మన్ నరేష్,పట్టణ అధ్యక్షులు ఖాదర్ ఖాన్, ఆర్టిఐ చైర్మన్ అమీర్ ఖాన్,మన్సూర్ అలీ ఖాన్, దర్బార్ భాష, ఖాదర్బాషా,ఎండి రఫీక్ ,మైసూర్ రెడ్డి ,నాగ లత ,అజంతుల్లా ,అరిపుల్ల ,ప్రసాద్ గౌడ్ ,ఉబేదుల్లా ,షాహుల్ అహ్మద్ , నాగ ముని రెడ్డి, ఎస్సియా, ఇబ్రహీం ఖాన్, ఇర్ఫాన్ ,మహమ్మద్ ,నరసింహారెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ దాడులకు నిరసనగా ప్రొద్దుటూరు పాస్టర్ల ర్యాలీ



ప్రొద్దుటూరు, జూలై 29 ప్రభాతవార్త

మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలకు నిరసనగా ప్రొద్దుటూరు క్రైస్తవ పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఆదివారం స్థానిక ఎద్దుల సుబ్బమ్మ బాలికల పాలక ఉన్నత పాఠశాల నుండి రాజు సర్కిల్ మీదుగా శివాలయం వరకు ప్లకార్డులు పట్టుకొని మణిపూర్ లో జరుగుతున్న దాడులను ఖండిస్తూ దాడులు చేసిన వారిని తక్షణమే శిక్షించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం స్థానిక పాత బస్టాండ్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దాడులు చేసిన వారిని శిక్షించాలని వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పాస్టర్లు సంఘం సభ్యులు మరియు పాస్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# త్యాగరాజు కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

బద్వేలు అర్బన్, జూలై 30

ప్రభాతవార్త :



మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

మున్సిపాలిటీ పరిధిలోని త్యాగరాజు కాలనీలోని ప్రజలు సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు అనేక దఫాలుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు వినతిపత్రాలు నిరసన రూపంలో వారి సమస్యలను తెలియజేసినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని, వారి సమస్యలను పరిష్కరించకపోతే స్థానిక ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీలోని త్యాగరాజు కాలనీలోకి ప్రజలు కొద్దిపాటి వర్షం పడితే ఆ రహదారిలో వెళ్ళాలంటే నరకయాతన కన్పిస్తుందని, ముఖ్యంగా రోడ్లల్లో ఉన్నటువంటి గుంతల్లో నీరు స్తంభించడం వలన వాహనదారులు వర్షా కాలంలో ఎక్కడపడితే అక్కడ కింద పడుతూ తీవ్ర గాయాలైన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో అక్కడ నీరంతా స్తంభించి దుర్వాసనతో దోమలు వ్యాప్తితో విష జ్వరాలకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కాలనీలోకి పాములు, తేళ్లు, మండ్రకప్పలు రావడంతో ప్రజలు, చిన్నారులు చూసి భయాందోళనతో బయటికి పరుగులు తీశారన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందతించి త్యాగరాజు నగర్‌లో మౌళికలు కల్పించి సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని వారు డిమాండ్ చేశారు. త్యాగరాజు కాలనీలోని సమస్యలను పరిష్కరించకపోతే డివైఎఫ్ఐ, యువజన సంఘంతో కలిసి ప్రజలు మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధనం చేస్తామని వారు తెలిపారు. అలాగే పట్టణంలో అధికంగా సంచరిస్తున్న పందులను కూడా పట్టణానికి దూరంగా తరలించాలన్నారు. కావున జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మున్సిపల్ ఛైర్మెన్ స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నాగార్జున, ట్రెజరర్ సురేంద్ర, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, గురవయ్య, స్థానిక ప్రజలు అనిల్, నరసమ్మ, వెంకటసుబ్బయ్య, చిన్న పీరయ్య, శ్రీనివాసులు, బద్వేలు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రూ.1.36కోట్లతో సబ్సిడీ టమోటాలు కొనుగోలు

మార్కెట్‌యార్డు సెక్రటరీ అభిలాష్

**మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :**



టమోటాకు అధిక ధరలు ఉండడం వల్ల మార్కెట్‌యార్డులో సబ్సిడీ ధరతో రూ.1.36కోట్లతో టమోటాలను ఇప్పటి వరకు కొనుగోలు చేసినట్లు మార్కెట్‌యార్డు సెక్రటరీ అభిలాష్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతు బజార్లలో టమోటాలను సబ్సిడీ ధరతో వినియోగదారులకు విక్రయించేందుకు మార్కెట్‌యార్డులో టమోటాలను రోజూ కొనుగోలు చేసి రాష్ట్రంలోని వివిధ రైతు బజార్లకు తరలించడం జరుగుతుందన్నారు. రైతబజార్‌లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కిలో రూ.50లచొప్పున విక్రయించడం జరుగుతుందన్నారు. మార్కెట్ యార్డులో ఆదివారం కిలో టమోటా రూ.194ల ధర పలకింది. అధిక ధరలు ఉండడం వల్లే రైతుబజార్‌లో వినియోగదారులకు తక్కువ ధరకు విక్రయించేందుకు ప్రతిరోజూ ప్రభుత్వం తరపున టమోటాలను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. నాణ్యతగా ఉండే టమోటాలను రైతు బజార్లకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్, ఏడిఎం, ఛైర్‌పర్సన్ తట్టి శారదమ్మ, డైరెక్టర్ తట్టి శ్రీనివాసులురెడ్డిల అధ్వర్యంలో టమోటాలను సబ్సిడీ ధరకు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

# జనసేన పార్టీని ఆదరించండి

రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి



**మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :**

జనసేన పార్టీని ఆదరించి వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆ పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎన్‌విఆ ర్ లేవుట్ మున్సిపల్ పార్క్ దగ్గర జనంతో టీ జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల ప్రకారం రోజూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అదే విధంగా ప్రజల్లోకి జనసేన పార్టీ సిద్దాంతాలను తీసుకెళ్ళడం జరుగుతోందన్నారు. జనసేన పార్టీ గుర్తు అయినగా జుగ్లాసును విస్త్రతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలకు అవగాహ న కల్పించడం జరుగుతుందన్నారు. వాకర్స్‌తో కలసి ఆయన పార్టీ సిద్దాంతాలను తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్‌రాయల్, జగదీష్, కుమార్, నవాజ్, జనార్థన్, మొహన్‌క్రిష్ణ, నాగార్జున పాల్గొన్నారు.

# బాగుపడిన బాహుదాకాలువ

వేగవంతంగా పూడికతీత పనులు



**మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :**

ఇన్నాళ్ళు ముళ్ళకంపలు, పూడికమట్టితో పూడిపోయిన బాహుదాకాలువ ఎట్టకేలకు బాగుపడింది. పట్టణ నడిబొడ్డున ఉన్న బాహుదా కాలువలో గత నాలుగు రోజులుగా పూడికతీత పనులు జరుగుతుండడంతో కాలువ శుభ్రంగా కనిపిస్తోంది. కాలువ క్లీనింగ్‌కు గానూ మున్సిపల్ అధికారులు టెండర్లు పిలవడంతో గుత్తేదారులు పనులను వేగవంతంగా చేపడుతున్నారు. బాహుదా కాలువతో పాటు బుగ్గకాలువ, కురవంక కాలువ పనులు కూడా జరగనున్నాయి. ఇటీవల కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిసైతం పర్యవేక్షించారు. కాలువ పూడికతీత పనులు పూర్తి అయితే వర్షపునీరు సునాయసంగా బాహుదా ప్రాజెక్టులకు వెళ్ళనున్నాయి. అంతేకాకుండా పారిశుద్యం కూడా మెరుగుగా ఉండడంతో పట్టణ ప్రజలు అంటురోగాలకు దూరంగా ఉంటారు.

# పోలీస్ స్టేషన్ సమీపంలో శ్రీగంధం చెట్టు నరికివేత

**తంబళ్లపల్లె, జులై 30, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండల కేంద్రం పోలీసు స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఓ శ్రీ గంధం చెట్టును కొందరు దుండగులు శనివారం రాత్రి నిరకేశారు. పోలీసు స్టేషన్ సమీపంలోని దివంగత వేమ నారాయణ రెడ్డి వ్యవసాయ భూమితో పాటు అతని భార్య అరుణమ్మ అలియాస్ ఎర్రమ్మ అక్కడే ఇంటిలో నివసిస్తోంది. ఈ వ్యవసాయ భూమిలోని ఓ గోడౌన్ అరుణమ్మ పౌర సరఫరాల గిడ్డంగికి అద్దెకు ఇచ్చిందది. ఆ గోడౌన్ ఎదుటే నిలువెత్తు శ్రీగంధం చెట్టును గుర్తు తెలియని వ్యక్తులు కటింగ్ మిషన్‌తో కట్ చేసి అది కోతకు పనికి రాదని వదిలేసి వెళ్లారు. గత కొన్నాల్లుగా ఈ వ్యవసాయ భూమిలో అక్కడక్కడ శ్రీగంధం చెట్లు పెంచుతున్నారు. శనివారం రాత్రి దుండగులు ఈ దురాగతానికి పాల్పడ్డారని అరుణమ్మ తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ శ్రీగంధం చెట్టు ఎదుటే పౌరసరఫరాల గోడౌన్, అటు వైపు బీసీ కాలనీ, ఓ 50 అడుగుల దూరంలో ఎర్రమ్మ నివాస గృహం, మరో వైపు నర్సరీ ఉన్నా శ్రీగంధం చెట్టు నరకడంపై ఆమె అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ శ్రీగంధం చెట్టు కోత దశకు రాకపోవడంతో అక్కడే వదిలేసి ఉంటారని ఆమె విలేకరులకు తెలిపారు.

# 8 మంది జూదరుల అరెస్టు

**పెద్దమండ్యం జులై 30 ప్రభాతవార్త**

పెద్దమండ్యం మండలం సమీపంలోని ముసలికుంట పరిసర ప్రాంతాల్లో జూద ం ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు శనివారం సాయంత్రం దాడి చేసి 8మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐరామాంజనేయుడు తెలిపారు. వారివద్దనుండిరూ.4100రూపాయలు స్వాదీనంచేసుకున్నారు. వీరు గాలివీడు, రాయచోటి,నూలివీడు తదితరమండలాలనుండి వచ్చిజూదంఆడుతు న్నట్లుకోడి పందేలుకూడా నిర్వహిస్తున్నట్లు మాచారం.అలాంటిసంఘటనలు జరగకుండా కఠినంగా చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.అదుపులోకి తీసుకున్నవారి లోనాగేశ్వర, సుబ్బారావ్, వెంకటరమణారెడ్డి, ఎర్రంరెడ్డి, దర్బార్ బాషా, నాగరాజు,

# డెసిబెల్స్‌ల్యాబ్‌తో మిట్స్ ఒప్పందం

**కురబలకోట, జులై 30 ప్రభాతవార్త:**




మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలోని త్రిబుల్‌ఈ విభాగం వారు బెంగుళూరులోని డెసిబెల్స్ ల్యాబ్ ప్రైవేటు లిమిటెడ్‌తో అవ గాహన ఒప్పందం కుదుర్చుకొన్నట్లు కళాశాల ప్రి న్సిఆపల్ డాక్టర్ సి.యువ రాజ్ తెలిపారు. కళాశాల లో త్రిబుల్‌ఈ విభాగాధిపతి డాక్టర్ ఏవి.పనవ్‌కుమార్, అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర్ అరుణ్‌కుమార్‌లు బెంగుళూరులోని మైసూర్‌రోడ్డులో ఉన్న ఆర్‌వి.కళాశాల ఆఫ్ ఇంజనీరింగ్‌లోని ల్యాబ్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ల్యాబ్ డైరెక్టర్ సూరజ్, ఎస్‌డిలు అవగాహన ఒప్పదంపై సంతకాలు చేసినట్లు పేర్కొన్నారు.అవాగహన కార్యక్రమంలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, ప్లెస్‌ముంటు అవకాశాలు కల్పన, అధ్యాపకులు ప్యాకల్టీ డెవలప్‌మెంటు ప్రోగ్రాంలతో పాటు కళాశాలలో ఎలక్ట్రిక్ వెహికల్ సెంటర్ అభివృద్ధికి ఒప్పందం కృషి చేస్తుందన్నారు.

# రామసముద్రం ఎక్సైజ్‌వాహనాలకు వేలం

ఎస్ఐ చంద్రశేఖర్

**రామసముద్రం, జులై 30 ప్రభాతవార్త:**



రామసముద్రం స్తానిక పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఆదివారం వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం నిర్వహించడం జరిగింది. ఈవేలంపాటల్లో 12వాహనాలకు గానూ 10 వాహనాలకు వేలంపాట దారులు పాడుకొని కొనుగోలు చేశారు. ఈ వేలంపాటల్లో జిఎస్‌టితో కలిపి రూ.1.85,850లను చలానా దారుల రూపంలో వచ్చాయి. ఈమొత్తాన్ని సంబందిత అధికారులు అప్పచెపడం జరుగుతుందని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

# ప్రారంభానికి సిద్దంగా వైద్య ఆరోగ్య ఉపకేంద్రం



**మదనపల్లె, జులై 30 ప్రభాతవార్త :**

పట్టణ నడిబొడ్డున ఉన్న హంద్రీ-నీవా కార్యాలయ ఆవరణంలో నూతనంగా నిర్మించిన వైద్యఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభానికి సిద్దంగా ఉంది. సుమారు రూ.80లక్షల వ్యయంతో నిర్మించిన ఆరోగ్య కేంద్రాన్ని త్వరలో ప్రారంభించనున్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో అందించేందుకు ఈ ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించారు. దీంతో పాటు దొంతిలేవుట్, వెటర్నరీ ఆసుపత్రి ఆవరణంలోని ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి. అమ్మచెరువుమిట్ట ప్రాంతంలో ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులు జరగాల్సి ఉంది. ప్రభుత్వం నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకే ఆరోగ్య ఉపకేంద్రాలు మంజూరు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ ప్రమీల తెలిపారు. నిర్మాణ పనులు పూర్తి అయిన ఆరోగ్య ఉపకేంద్రాలను ఎమ్మెల్యే నవాజ్‌బాషా, ఛైర్‌పర్సన్ మనూజారెడ్డిలతో ప్రారంభిస్తామన్నారు.

# భయపెడుతున్న...భౌ...భౌ..

పిల్లలపై తిరగబడుతున్న కుక్కలు



**రామసముద్రం, జులై 30 ప్రభాతవార్త :**

రామసముద్రం బస్టాండు, పురవీధుల్లో ఎక్కడ చూసినా జనసంచారం గల ప్రాంతాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులు వీధుల్లో తిరుగుతున్న కుక్కలపై ఎలాంటిచర్యలు చేపట్టలేకపోతున్నారు. రాత్రింభవళ్ళు యదేచ్ఛగా వీధి కుక్కలు హల్‌చల్ చేస్తుండడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పాదచారులపై శునకాలు విరుచుకుపడుతున్నాయి. చిన్నపిల్లలు స్కూల్‌నుంచి ఇంటికి వస్తుంటే పిల్లలను కరవడానికి వస్తున్నాయి. వీటి నుంచి రక్షించుకునే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇలా బస్టాండు అవరణంలో అనేక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రజలు కుక్కకాటుకు గురై కొందరు నిమ్నకుండిపోతున్నా, మరికొందరు జంకుతున్నారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా వీధి, వీధిన, సందు సందులోనూ గుంపులు గుంపులుగా శునకాలు ఉన్నాయి. ముఖ్యంగా రామసముద్రం బస్టాండు, రోడ్లయందు అధికంగా ఉన్నాయి. ఆయాప్రాంతాల్లో గుంపులుగుంపులుగా తిరుగుతూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి.

# గిరిజన తండాలలో ఎయిడ్స్‌పై అవగాహన




**తంబళ్లపల్లె, జులై 30, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాల పరిధిలోని మారుమూల గిరిజన తాండాలలో హెచ్ఐవీ, టీబీ, సుఖ వ్యాధులపై రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో కీషి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు జరిగాయి. ఆదివారం వడ్డివంక తాండాలో కృషి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ సుఖ వ్యాధులు ఎలా సంక్రమిస్తాయి, వ్యాధి లక్షణాలు నివారణ మార్గాల గురించి గిరిజనులకు కూలంకషంగా వివరించారు. అనంతరం క్యాన్సర్ మరియు హెచ్ఐవీ స్క్రీనింగ్‌పై అవగాహన చేసి వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి సంస్థ సభ్యులు జగదీష్, ఓఆర్‌డబ్ల్యూ కళావతి, సావిత్రి, ఎంఎల్‌సీలు కీర్తి, కవిత, పీఈలు శ్రీదేవి, సునీత, ఆశా కార్యకర్త, వెంకటరమణమ్మ, గిరిజనులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇళ్ల వద్ద గస్తీ ఏర్పాటు చేస్తాం

సిఐ మురళీకృష్ణ




**మదనపల్లెక్రైం, జులై 30 ప్రభాతవార్త :**

తాళం వేసిన ఇళ్లకు సంబంధించి తమకు సమాచారం ఇస్తే ఆ ఇళ్ల వద్ద గస్తీ ఏర్పాటు చేస్తామని రెండవ పట్టణ సిఐ మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ సుబ్బారెడ్డి, సిబ్బంది పట్టణంలోని రెడ్డెప్పనాయుడుకాలనీ, ప్రశాంత్‌నగర్, రోజా ఫ్లాట్స్‌లో మైకుల ద్వారా దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఊర్లకు వెళ్లేవారు విలువైన వస్తువులు, బంగారు ఆభరణాలు ఇళ్లలో వుంచరాదన్నారు. వీలైతే ఇంట్లో ఎవరోఒకరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆపరిచిత వ్యక్తులు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇళ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు తమకు సమాచారం వస్తే కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలు సహకరిస్తే దొంగతనాలను పూర్తిగా అరికట్టగలమని తెలిపారు.

# అనస్తీసియా ఫర్ హైరిస్క్ అప్‌సెటిక్స్ అనే అంశంపై సదస్సు



**కడప వైద్యవిభాగం, జులై 30, ప్రభాతవార్త:**

కడప నగరం ఐఎంఏ హాలులో ఆదివారం ఉదయం అనస్తీసియా ఫర్ హైరిస్క్ ఆప్‌సెటిక్స్ అనే అంశంపై సదస్సు జరిగింది. నేషనల్ స్పాన్సర్డ్ సీఎంఏ ఈ సదస్సును నిర్వహించింది. ఈ సందర్భంగా పలువురు ఇతర రాష్ట్రాలకు చెందిన వైద్యులు వారి అనుభవాలు అందరితో పంచుకున్నారు. రిమ్స్ కాలేజీ ప్రొఫెసర్ డా.సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ ఐఎస్ఏ ప్రెసిడెంట్ డా.భీమేశ్వరరావు, డా.చక్రధర్‌రావు, డా.కామేశ్వర్‌రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏపీఎంసీ అబ్జర్వర్‌గా పెరుగు మురళీకృష్ణ రావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహాయపడిన డాక్టర్లు జీసీ కోఆర్డినేటర్ చింతల కిషన్, ఐఎస్ఏ ప్రెసిడెంట్ డా.ప్రశాంతి, డా.శ్రీనివాస్, డా.తారక ప్రసాద్‌లకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కడప డీఎంఅండ్‌హెచ్‌వో డా.నాగరాజు, అన్నమయ్య జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో డా.కొండయ్య, సత్యసాయి జిల్లా డీఎంఅండ్‌హెచ్‌వో డా.కృష్ణారెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతమైనది.




భూటాన్ కొండల్లో నెలకొన్న చిన్న దేశం. జనాభా ఎనిమిది లక్షలు. ఇక్కడ ఊరూరా బుద్ధిజం ఆనవాళ్లే! నదీతీరంలో, కొండ వాలులో.. ఎక్కడ చూసినా బౌద్ధ మఠాలే కనిపిస్తాయి. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భూటానీయులు చాలా వెనుకబడి ఉన్నారు. ఆ దేశంలో టివి 1999లో మొదలయ్యింది. కానీ పర్యావరణాన్ని పరిరక్షించడంలో వాళ్లు అందరికన్నా ముందున్నారు. బౌద్ధపదంలో నడిచే భూటాన్‌లో గాలి స్వచ్ఛం, నీరు స్వచ్ఛం, భూమి స్వచ్ఛం. ఆ భూమిలో పండే ఆహార ధాన్యాలు కూడా స్వచ్ఛం.



ఆ దేశంలో సాగుబడి నూటికి నూరు శాతం సే ంద్రియ బాటలో సాగుతోంది. భూమి, నీరు కలుషితం కానంత వరకు ఏ దేశవాసులైనా హ్యాపీగా ఉండవచ్చునని అంటారు భూటానీయులు. ప్రపంచంలో సంతోష కరమైన దేశాల్లో ఒకటిగా భూటాన్ గుర్తి ంపు పొందింది. సముద్ర మట్టానికి 7,500 అడుగుల ఎత్తులో ఉండే భూటాన్‌లో హిమాలయాల సోయగాలు, కొండలు, కోనలు చెప్పుకుంటూ పోతే.. ఎన్నో అకర్షణలు. భూటాన్ రాజధాని థింపూ. ఈ దేశంలో ఉన్న ఏకైక అంతర్జా తీయ విమానాశ్రయం పారో నగరంలో ఉంటుంది. చుట్టూ కొండలు, గుట్టలతో ఉండే పారో విమానాశ్రయంలో దిగగానే మంచుతెరలు స్వాగతం పలుకుతాయి. ఆ తెరల చాటు నుంచి ఆకాశాన్నంటే పర్వతాలు కనిపిస్తాయి.

కొండల నడుమ ఉన్న లోయలో పారే పారో నది, తీరం వెంట విస్తరించిన జనావాసాలు, బౌద్ధారామాలు, చూడటానికి రెండు కళ్లూ చాలవ్వు. పారోలో నేషనల్ మ్యూజియం, పురాతన కట్టడాలు ఉన్నాయి. థింపూలో భారతీయ వంటకాలు దొరుకుతాయి. ఇక్కడి ఆర్గానిక్ ఫుడ్ అందుబాటు ధరల్లోనే లభిస్తుంది.

51.5 మీటర్ల బుద్ధుడి కాంస్య విగ్రహం థింపూలో ప్రధాన ఆకర్షణ. టాంగో, చెరి మఠాలు, దోకులా పాస్, పునాఖా ఇవన్నీ థింపూ నుంచి 50 - 80 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. పునాఖాలో బూటాన్ జానపద వైభవం కనిపిస్తుంది. ఇది ఒకప్పుడు భూటాన్ రాజధాని. ఇక్కడికి వచ్చే చాలా మంది తిరుగు ప్రయాణంలో టైగర్ నెస్ట్ సందర్శిస్తారు. థింపూ నుంచి దాదాపు 23 కిలోమీటర్ల దూరంలో ఉండే దోకులా పాస్.. సముద్రమట్టానికి 10,300 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఇక్కడ ప్రధాన ఆకర్షణ ఒకే చోట నిర్మించిన 108 స్మారక స్థూపాలు. 2003లో తిరుగుబాటు దారుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల త్యాగానికి గుర్తుగా వీటిని నిర్మించారు. ఇక్కడి రాయల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన పుష్పాలు, ఫలాలు చూడవచ్చు.

కోల్‌కతా, ఢిల్లీ నుంచి పారోకు విమాన సర్వీసులు ఉన్నాయి. భూటాన్‌కు రోడ్డు మార్గంలో కోల్‌కతా చేరుకుని, నగరం లోని సిల్డా రైల్వే స్టేషన్‌లో కాంచన్‌కన్యా ఎక్స్‌ప్రెస్‌లో హాసి మారా చేరుకోవాలి. హాసిమారా నుంచి 13 కిలోమీటర్ల దూరంలో ఇం డో - భూటాన్ సరిహద్దు ఉం టుంది. అక్కడి నుండి ట్యాక్సీలో నార్గేలామ్ గ్రామం చేరుకోవచ్చు.

అక్కడి నుంచి పారో, థింపూ నగరాలకు బస్సులు అందుబాటులో ఉంటాయి.

భూటాన్ సందర్శనకు ప్రైవేట్ టూర్ ఆపరేటర్లు మూడు రోజుల నుంచి వారం రోజుల నిడివి ఉన్న ప్యాకేజీలు (ఒక్కొక్కరికి)రూ.17,000 నుండి రూ.75,000 వరకు ఉంటాయి. వేసవి సీజన్‌లో భారతీయ రైల్వే ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తుంది.

# అన్నిటిలో ఆదా చేయవచ్చు




అత్యవసరాలకు ఖర్చు చేయడం ఎలాగూ తప్పదు. మిగతా అవసరాల్లో ఏది ముఖ్యమో.. ఏవి కావో తెలుసుకోవడం దగ్గరే జాగ్రత్త పడవలసి ఉంటుంది. మనం చేస్తున్న ఇతర ఖర్చుల ప్రాధాన్యం తెలుసుకోగలిగితే వృథా వ్యయాన్ని నివారించినట్లే. సామాన్య కుటుంబాల్లో ఈ అవగాహన తప్పనిసరి చేసుకోవాలి. అలా అయితే ప్రతి కుటుంబం నెలకు కొంత ఆదా చేసుకోవచ్చు. అది ఇతర అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. పెద్ద ట్యూబ్‌లైట్లు, 60 వాట్ల బల్బుల వాడకాన్ని సందర్భాన్ని బట్టి తగ్గించుకుంటే చాలా వరకు విద్యుత్ బిల్లు తగ్గుతుంది. తక్కువ సామర్థ్యంతో అధిక వెలుగులు అందించే సీఎఫ్‌ఎల్ బల్బులు వాడటం శ్రేయస్కరం. వీటి వాడకం వల్ల నెలకు 50 నుంచి 80 యూనిట్ల ఖర్చు తగ్గించుకోవచ్చు. టీవీ చూసేటప్పుడు ఇతర గదుల్లోని లైట్లు, ఫ్యాన్లు ఆర్పివేయాలి. చిన్న చిన్న జాగ్రత్తలతో నెలకు 50 యూనిట్ల విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చు. ఇలా చేస్తూ పోతే నెలకు రూ.100 నుంచి రూ.200 వరకు మిగులుతుంది.

నగరంలో ఇంటి చుట్టూ స్థలం ఉండటమే తక్కువ. అదీ పెరడు లాంటివి ఉండటం నగర శివారులలో సొంత ఇళ్లు ఉన్నవారికి సాధ్యం. అలాంటి వారు చుట్టూ ఉన్న స్థలంలో కూరగాయల మొక్కలు పండించుకోవచ్చు. ఇంట్లో వాడిన నీటిని మొక్కలకు అందేలా ఏర్పాటు చేస్తే ప్రత్యేకంగా నీరు పెట్టాల్సిన పని కూడా తప్పుతుంది. ఒక రకంగా నీటిని ఆదా చేసినట్లు అవ్వతుంది. కూరగాయల విత్తనాలు వేసి, ఖాళీ సమయాల్లో మొక్కలకు నీరు అందుతుందా చూసుకుంటే కలుపు మొక్కలు ఉంటే తీసి వేయడం, పాదులు తీయడం, తీగల లాంటి వాటికి తాడు కట్టి వేలాడదీయటం వంటివి చేస్తే శరీరానికి వ్యాయామం అవ్వతుంది. మొక్కల మధ్యలో మంచి గాలిని ఆస్వాదించవచ్చు. ఇంట్లో పండిన కూరగాయలు ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అదేవిధంగా వంట చేసేటప్పుడు పదార్థాలను నీళ్లలో నానబెట్టి ఉడికిస్తే తొందరగా ఉడుకుతాయి. కుక్కర్ వినియోగంతో గ్యాస్ ఆదా అవ్వతుంది. ఇంట్లో వచ్చే చెత్తను, ఇతర వ్యర్థాలు ఒకచోట పోగుచేస్తే సేంద్రియ ఎరువ్వ తయారవ్వతుంది. ఇది మొక్కలకు ఎరువ్వగా ఉపయోగించుకోవచ్చు. సూపర్‌బజార్లకు, కూరగాయల మార్కెట్‌కు వెళ్లిన ప్రతిసారి క్యారీబ్యాగుకు ఒక రూపాయి పెట్టాల్సి ఉంటుంది. అలా కాకుండా మార్కెట్‌లో జూట్ బ్యాగ్‌ల వంటివి కొని వాడితే ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలు దరి చేరవ్వ. క్యారీ బ్యాగ్‌ను ప్రతిసారి కొనాల్సిన అవసరం ఉండదు. ఇంకా సామాన్య, మధ్యతరగతి కుటుంబాల్లో చాలామంది అవసరం లేకపోయినా ద్విచక్ర వాహనం వినియోగిస్తుంటారు. బజారుకు వెళ్లాలన్నా, స్నేహితుల్ని కలవాలన్నా మోటార్‌బైక్‌పై వెళుతుంటారు. అదే సైకిల్ పై వెళితే పెట్రోల్ ఖర్చు తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## తిరుపతిలో 8న హరివరాసనం శతాబ్ది ఉత్సవాలు

**లక్కిరెడ్డిపల్లె, జూలై 30, ప్రభాతవార్త:**

రాచవీడు అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 8న తిరుపతి మహంతి ఆడిటోరియంలో హరివరాసనం శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాచవీటి అయ్యప్ప సేవా సమితి వ్యవస్థాపకులు సుబ్రమణ్య స్వామి తెలిపారు. ఆదివారం ఆయన లక్కిరెడ్డిపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ అయ్యప్ప స్వామి హరిహరాసనం పాట రచించి వంద సంవత్సరాలు కావస్తోందని ఈ పాటను 1923లో కొనకందు జానకి అమ్మవారు రచించారు. కావునా వంద సంవత్సరాలు పురస్కరించుకున్నందుకు గాను ఈ ఉత్సవాలను ఐదు రాష్ట్రాలలో ఉండే గురు స్వాములు పీఠాధిపతులు మరియు ట్రావెన్కోర్ బోర్డు మెంబర్ ఆనంద్ గోపాల్ శంభునంబ్రుంది, పి.రాజా ప్యాలెస్ ట్రస్ట్ అధ్యక్షులు శశికుమార్ వర్మ, శబరిమలై సన్నిధాన తంత్రీలు పూజారులు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమాన్ని రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గురుస్వాములు అయ్యప్ప భక్తులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు గంగరాజు, వెంకటేష్, రమణ, గురు స్వామి, గంగయ్య, గురుస్వామి గంగమ్మ ఆలయ నరసింహారెడ్డి, నాగేంద్ర, సుదీర్, గంగరాజు, పదమేష్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సంస్థ నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయం



**వాల్మీకిపురం, జూలై 30 ప్రభాతవార్తః**

స్వచ్ఛంద సంస్థ నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. ఆది వారం స్థానిక సత్యసాయి సమావేశ మందిరంలో మానవతాసంస్థ సభ్యులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలు మన్ననలు పొందారన్నారు. మండల వ్యాప్తంగా వైకుంఠ రథం, ఫ్రీజర్ బాక్సుల సౌకర్యాలను నిరుపేదలతో పాటు ప్రజలకు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. బస్టాండు కూడళ్లలో ప్రయాణికులు సేద తీరేందుకు బల్లలు, మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. ఆర్థికంగా సహకారం అందించడమే సేవ కాదని, మన వల్ల అయ్యేంత సంస్థకు చేతి పని చేయడం కూడా సేవా కార్యక్రమమే అన్నారు. ప్రతి ఏటా సంస్థకు సభ్యులందరూ సహకా రం అందించడం శుభ పరిణామన్నారు. అనంతరం సంస్థకు వైకుంఠ రథం, అంబులెన్సు, ఫ్రీజర్ బాక్సుల అందించిన దాతలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా సంస్థకు ఎమ్మెల్యే రూ.10,116నగదును సంస్థకు విరాళంగా అందించారు. హిందూ స్మశాన వాటిక నిర్మాణానికి తన వంతుగా రూ.లక్ష సహకారం అందిస్తున్నట్లు తబ్జుల ఆనందశెట్టి తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు కష్ణమూర్తి, చింతల ఆనందరెడ్డి, సారధి, పీవీ.నారాయణ, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులంతా కలిసికట్టుగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకుందాం

**వాల్మీకిపురం ,జూలై 30 ప్రభాతవార్తః**



విశ్రాంత ఉద్యోగులంతా కలిసికట్టుగా ఉంటూ మన సమస్యలను పరిష్కరించుకుందామని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు విశ్రాంత ఏఎస్ఐ శంకరయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని తిరుచుట్టు వీధిలో ఏర్పాటుచేసిన తాలూకా విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై ఉమ్మడి పోరాటం చేస్తామన్నారు. సంఘంలో ఎవరికైనా సమస్యలను విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తుందన్నారు. వాల్మీకిపురంలో తాలూకా విశ్రాంత ఉద్యోగుల సమావేశ భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే చింతల రామచం ద్రారెడ్డి సహకారంతో అడుగులు వేస్తున్నామని, త్వరలోనే ఈప్రక్రియ ను ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు మురళి, నారా యణ, సారధి, బీవీ, రమణ, గోపాల్, కష్ణమూర్తి,నజీర్‌సాహెబ్, రామమూర్తి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి రూ.5 వేలు ఆర్థిక సాయం



**చిన్నమండెం, జూలై 30ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని బలిజపల్లిలో పక్షవాతం వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్న గుడిపినేని వెంకటేశ్వర్లు అను వ్యక్తికి ఎంఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా రూ.5000 ఆర్థిక సహాయం రాయచోటి టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్ర సాద్‌రెడ్డి ఇంటికి వెళ్లి అందజేశారు. అలాగే మండపల్లి నాగిరెడ్డి కాలనీలో కలయ తిరిగి ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకొ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,

## మామిడి తోటలో పచ్చిరొట్ట ఎరువులు

**రైల్వేకోడూరు రూరల్, జులై 30 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లాలోని వ్యవసాయ సాగు విస్తీర్ణం లక్ష ఎకరాల్లో ఉంటే దాంట్లో 70 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు అయ్యాయని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. బొప్పాయ 3500 హెక్టార్లలో, అరటి 6 వేల హెక్టార్లు, నిమ్మతోటలు వెయ్యి హెక్టార్లు, జామూన్ 750 హెక్టార్లు, దానిమ్మ 700 హెక్టార్లలో ఇతర పంటలు ఉసిరి, సీతాఫలం, ఖర్జూరం, జామ, దోస, కర్బూజ, సపోటా తదితరం సాగవుతున్న విషయం విధితమేనని ఆయన అన్నారు. పండ్లలో రారాజు అయిన మామిడి మాత్రం గరిష్టంగా 32 వేల హెక్టార్లలో అన్నమయ్య జిల్లా రైతులు సాగు చేస్తున్నారని పంజం అన్నారు. సాధారణంగా రైతులు పంట వేసేముందు పంట దిగుబడి కోసం ఎన్నో ఎరువులు వేస్తుంటారు. రసాయనిక ఎరువులను ఉపయోగించడం వల్ల పంట దిగుబడి క్రమంగా తగ్గిపోతుందని సుకుమార్‌రెడ్డి అన్నారు. ఈ క్రమంలోనే రైతులు తక్కువ ఖర్చులతో అధిక దిగబడిని అందిస్తుందని, ముఖ్యంగా మామిడి పంటలను సాగుచేసే రైతులు కోత అనంతరం 20 రోజులు విశ్రాంతినిచ్చి కొమ్మ కత్తిరింపులు చేసుకోవాలని సుకుమార్‌రెడ్డి రైతులకు సూచించారు. వర్షం పడిన తర్వాత పచ్చిరొట్ట ఎరువులను మామిడి తోటల్లో చల్లుకోవాలని, భూమిలో కలియదున్నడం వల్ల భూమి ఎంతో సారవంతమవుతుందని ఎకరాకు 12-14 కిలోల విత్తనాలను పొలంలో చల్లుకోవాలి. 50-55 రోజుల్లోగా ఈ పంటను భూమిలో కలియదున్నాలి. జనుము, జీలుగ, పిల్లిపెసర, నీలి, అడవినీలి వంటివాటిని పచ్చిరొట్ట ఎరువుగా వాడుకోవచ్చునని ఆయన సూచించారు. ప్రతిరైతు పచ్చిరొట్ట ఎరువుల వల్ల ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని ఈ విషయాన్ని రైతులు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి రైతు కూడా వరి పొలాల్లో, మామిడి తోటల్లో వీటిని పచ్చిరొట్ట ఎరువుగా వాడి అధిక దిగుబడులను సంపాదించుకోవచ్చునని రైతులకు పంజం సుకుమార్‌రెడ్డి సూచించారు.

## త్యాగాలకు ప్రతీక మొహర్రం



**బ్రహ్మంగారిమఠం, జూలై 30 ప్రభాతవార్త :**

త్యాగాలకు ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగ వేడుకలు ఈ నెల 19న ప్రారంభమై ఆదివారం పీర్ల గుండ ప్రవేశంతో మండలంలోని సోమిరెడ్డిపల్లెలో ఘనంగా ముగిశాయి. పెద్ద పీరయ్య స్వామికి సంతానం లేని మహిళలు తమ మొక్కులు తీర్చుకొని చదివింపులు చదివించుకున్నారు. అగ్ని గుండానికి గొల్లపల్లె, కొండువారిపల్లె, సోమిరెడ్డిపల్లె గ్రామాల ప్రజలు మొద్దులను తమ వాహనాలలో తీసుకువచ్చి అగ్ని గుండంలో వేశారు. ఈ మొహర్రం పండుగ హిందూ, ముస్లీంలు ఐక్యతగా యువకులు, పిల్లలు, మహిళలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా రంగులు చల్లుకుంటూ ఎంతో ఆనందంగా గడిపారు. ఈ మొహర్రం పండుగకు చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి పీర్లకు చదివింపులు చదివించుకొని పీర్లు అగ్నిగుండ ప్రవేశం జరిగిన తరువాత అగ్ని గుండం పూడ్చడంతో పీర్లు ఏటికి వెళ్ళడంతో అందరూ సంబరాలు జరుపుకున్నారు. ఎస్ఐ విద్యా సాగర్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎప్పటికప్పుడు పోలీసు వారితో పటిష్ఠ చర్యలు చేపట్టారు.

## దాతల సహకారంతో అనాధ మృతదేహానికి అంత్యక్రియలు



**బద్వేలు అర్బన్, జూలై 30 ప్రభాతవార్త :**

పట్టణంలోని తెలుగు గంగ కాలనీ ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహంలో ఉండే సిద్దవటం మండలం వంతెలపల్లె గ్రామానికి చెందిన సుబ్బమ్మ (65) అనే ఓ అనాధ వృద్ధురాలు గత 4 సంవత్సరాలుగా ఆశ్రమంలో ఉంటూ గత సంవత్సరం నుండి అనారోగ్యంతో మంచానికే పరిమితమైన సుబ్బమ్మకు ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు చేయిస్తూ వారి బాగోగులు చూసుకుంటున్నారు. అయితే శనివారం ఆమె అనారోగ్యానికి గురై మృతిచెందింది. అనాధ వృద్ధురాలు అంత్యక్రియలకు ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ వార్త విలేకరికి సహాయం చేయాలని కోరగా అనాధ వృద్ధురాలు అంత్యక్రియల కొరకు గ్రూప్‌లలో పెట్టిన సమాచారానికి వెంటనే స్పందించిన ఆర్డీవో ఆకుల వెంకట రమణ 10వేల రూపాయలు, నెల్లూరు వెన్నెల హాస్పిటల్ డా॥ కులారి నాగేంద్ర ప్రసాద్ 4 వేల రూపాయలు, ప్రముఖ కాంట్రాక్టర్ బోవిళ్ళవారిపల్లె గ్రామానికి చెందిన సానపురెడ్డి రాధాకృష్ణా రెడ్డి 5 వేల రూపాయలు, ఉమ్మడి నాగేంద్రారెడ్డి 2 వేల రూపాయలు, కొండపల్లి సుభాష్ కుమార్ 1116 రూపాయలు, ఎస్సీ హాస్టల్ వార్డన్ మధుసూదన్ రెడ్డి వెయ్యి రూపాయలు, నెల్లూరు అపోలో హాస్పిటల్ డా॥ యశ్వంత్ సందీప్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి వెయ్యి రూపాయలుతో పాటు పలువురు దాతలు వారి వంతు సహాయ సహకారాలు అందించడం వలన అనాధ వృద్ధురాలు అంత్యక్రియలు కార్యక్రమం నిర్వహించారు. అనాధ వృద్ధురాలు మృతిచెందిన విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి వెంటనే ఆశ్రమం వద్దకు వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో జమాల్ వల్లి, పాపుదిప్పు వెంకట రమణారెడ్డి, బోవిళ్ళ లక్ష్మారెడ్డి, యనమల వెంకట గిరిధర్, కోకటం వెంకట రమణారెడ్డితో పాటు ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రిపుల్‌ఐటీలలో మిగులుసీట్లు

**వేంపల్లె, జూలై 30, ప్రభాతవార్త ః**

ఆర్ జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ, ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం ట్రిపుల్‌ఐటీల్లో 2023-24 విద్యా సంవత్సరంలో 4400 సీట్లకు అడ్మిషన్లు నిర్వ హించగా 765సీట్లు మిగిలాయి. ఇడుపులపాయలో 184, నూజివీడులో 128, ఒంగోలులో 268, శ్రీకాకుళంలో 185సీట్లు ఖాళీగా ఉన్నాయి. వీటికి ఆగస్టు 9, 10తేదీలలో రెండో విడత కౌన్సెలింగ్

## గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

**లక్కిరెడ్డిపల్లె, జులై 30, ప్రభాతవార్త:**



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు గంగమ్మ జాతరకు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ఆలయ ప్రాంగణంలో ఉన్న చెట్ల నీడలో సేద తీరారు. వచ్చిన భక్తులకు క్యూలైన్లు ఏర్పాటు అమ్మవారి దర్శనభాగ్యాన్ని కల్పించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్రరాజు, ఛైర్మన్ సామల నరసింహారెడ్డి, ఆలయ అర్చకులు రెడ్డిశేఖర్, రామచంద్ర యాదవ్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## వైసిపి ప్రభుత్వ పతనం ఆరంభమైంది

### మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి

**గాలివీడు, జూలై 30 ప్రభాతవార్త :**

ప్రజలకు అరాచక పాలన అందిస్తున్న వైసిపి ప్రభుత్వానికి పతనం ఆరంభమైందని మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని గరుగుపల్లి పంచాయతీలో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ, ఇదేమి కర్మ రాష్ట్రానికి రచ్చబండ వంటి కార్యక్రమాలను నిర్వహించారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే సంక్షేమం అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రధానంగా ఏ ప్రాంతానికి వెళ్లిన ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రంగా ఉందని కేవలం నవరత్నాల అమలుతో ప్రజలను నయవంచన చేస్తున్నారన్నారు, కేవలం 7500 రైతు భరోసా రైతులకు ఇచి రైతులకు అందించాల్సిన పంటల భీమా పెట్టుబడి రాయితీ సబ్సిడీతో రైతు పరికరాలు అందించే పథకాలను అటకెక్కించెందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళా శక్తి పథకం ద్వారా సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్‌లను ఉచితంగా అందించడంతోపాటు 18సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500లు, కుటుంబంలోని చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15000లు, జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, కల్పించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు రవీంద్రబాబు. మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సత్యారెడ్డి, సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు చిన్నపరెడ్డి, ప్రభాకర్ నాయుడు, టిడిపి నాయకులు చంద్ర ,రవికుమార్ రెడ్డి, నాగేశ్వరరావు, ప్రతాపరెడ్డి ,పుల్లయ్య, ఆదిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వీర రాఘవులు, కదిరెడ్డి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో శాంతి స్థాపనకు కృషి చేయండి




**పులివెందుల రూరల్, జూలై 30, ప్రభాతవార్త ః**

మణిపూర్‌లో మతోన్మాదులు, ఉగ్రవాదుల దహన కాండను అదుపుచేసి శాంతిని నెలకొల్పాలని పులివెందుల పట్టణంలోని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా పులివెందులలో ఆదివారం పాత బస్టాండు ఆవరణ నుండి పూలంగళ్ల కూడలి, పాత గంగిరెడ్డి హాస్పిటల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద, ఉగ్రవాదుల దాష్టీకంపై చర్యలు తీసుకోవాలని, స్త్రీలను వివస్త్రలను చేసి ఊరేగించడం దారుణం అన్నారు. ప్రభుత్వం సత్వరమే ఇటువంటి చర్యలపై ఉక్కుపాదం మోపాలని వారు కోరారు. కార్యక్రమంలో పులివెందుల క్రైస్తవ మతపెద్దలు, వైకాపా నాయకులు మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మార్కెట్ కమిటి ఛైర్మన్ చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాడులో మొహర్రం వేడుకలు



**దువ్వూరు, జులై 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో ఆదివారం ముస్లిం సోదరులు పవిత్ర పండగ అయిన మొహ్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొహర్రం పండగ త్యాగానికి ప్రతీక అని అందులో భాగంగా ఆదివారం గ్రామంలోని పీర్లను వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా పీర్లచావిడిలో ఏర్పాటు చేసిన పీర్లను ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే తప్పెట్లతో, బాణా సంచాలతో పీర్ల ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తుల పాలిట కల్పవల్లి దేవర రాయి నల్లగంగమ్మ తల్లి

### – భక్తులతో కిటకిటలాడిన సంబేపల్లె గ్రామంలోని నల్ల గంగమ్మ తల్లి ఆలయం

**సంబేపల్లె, జులై 30, ప్రభాతవార్త:**



భక్తుల పాలిట కల్పవల్లిగా సంబేపల్లె దేవర రాయి నల్లగంగమ్మ తల్లి విరాజిల్లుతోంది. ఆదివారం దేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేకువ జామునుంచే అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. ఆ సమయంలో ఆలయ ప్రాంగణం ఓంశక్తి ఆదిశక్తి పరాశక్తి నామ స్మరణలతో మార్మోగింది. స్థానికులతో పాటు పొరుగు జిల్లాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కడప జిల్లాకు చెందిన సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీదేవర రాయ నల్ల గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు వారికి తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. ఆలయ నిర్మాణ ధర్మకర్త మునగా మురళీ స్వామి, ఈఓ కొండారెడ్డి, వీవీ ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, గడికోట చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నేరం



**నందలూరు, జులై 30 ప్రభాతవార్త**

నందలూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జూనియర్ న్యాయమూర్తి కె.లత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల స్కూల్ అండ్ కాలేజ్, ఆడపూరు నందు మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను, బాలికలను అక్రమ రవాణా అనే అంశంపై మాటాల్డఆరు. మహిళలను, పిల్లలను కొనడం, అమ్మడం వారితో వ్యభిచారం చేయించడం నేరం అన్నారు. మహిళలను, బాలికలను ఏదోరకంగా మభ్యపెట్టి డబ్బులకు ఆశపెట్టి వారిని అమ్మడం నేరమన్నారు. వ్యభిచారం గృహం నుంచి స్త్రీలు బయటపడిన వారిపట్ల ఎలాంటి వివక్ష చూపడకూడని, సమాజంలో మనుషుల బాధ్యత ఏమిటనేది తెలియజేశారు. ఆర్టికల్ 23(1) ప్రకారం మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి నిషేదించబడినదని, అంతేగాకుండా అట్టివాటికి పాల్పడినవారు శిక్షారుందని తెలియజేశారు. పిల్లలు ఆకర్షణకు లోనై తెలియనివాళ్లతో చాటింగ్ చేయడం, అత్యాశకు లోనై సైబర్ నేరాలు ఆహ్వానిస్తూ ప్రమాదంలో పడిపోతున్నారని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాలో కొంతమందిని పోర్న్ బెగ్గింగ్, ఛైల్డ్ లేబర్‌గా ఉపయోగిస్తున్నారని, లేదా మనిషి అవయవాలను అమ్ముతున్నారని తెలియజేశారు. ప్రతి విద్యార్థిని మహిళా సేఫ్ ఎన్విరాన్మెంట్‌లో ఉంటూ సేమ్ హ్యాండ్స్‌లో ఉంటూ వారిని వారు రక్షించుకోవాలని, నేరాలు ఆహ్వానించకుండా ఉండాలని తెలియజేశారు. చదువుకోవడం ప్రతిఒక్క ప్రాథమిక హక్కు అని, చదువుకుంటే ఏదైనా సాధించవచ్చునని తెలియజేశారు. టెక్నాలజిని మంచికోసమే వాడుకోవాలని, టెక్నాలజి అధికంగా వాడితే నేరాలు ఆహ్వానించినవారవుతారని తెలియజేశారు. టెక్నాలజిని ఉపయోగించి సైబర్ నేరస్థులు ఎలా బాలికలను అక్రమ రవాణా చేస్తున్నారనేది ఉదాహణకు వివరించారు. స్కూల్ నందు వసతులను పరిశీలించారు. వంటశాల తనిఖీ చేశారు. భోజన నాణ్యత, వసతులను పరిశీలించారు. పిల్లలతో కూర్చొని భోజనం రుచి చూశారు. ఇందులో పి.శివశంకరయ్య, స్పెషల్ మెజిస్ట్రేట్ న్యాయవాదులు ఆనంద్‌కుమార్, నరసింహులు, వినయ్, షమివుల్లా ఖాన్, అనుదీప్, జయసింహ, ర్యాగింగ్, ఉచిత న్యాయం, బాలికల హక్కుల వారి బాధ్యతలు, నల్సా స్కీములపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్‌నాయక్, పోలీసు సిబ్బంది, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అనిత, కళాశాల సిబ్బంది, కోర్టు సిబ్బంది, పిఎల్‌విలు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి

**మదనపల్లెక్రైం, జులై 30 ప్రభాతవార్త :**

ద్విచక్రవాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. బాధితుల కథ నం మేరకు వివరాలిలా వున్నాయి. పుంగనూరు మండ లం క్రిష్ణాపురంకు చెందిన లేట్ బాలక్రిష్ణ భార్య రమణ మ్మ (65) కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తోంది. ఆదివారం రాత్రి ఇంటిముందు నిలబడి వుండగా గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్రవాహనంతో ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమణమ్మను 108లో జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది. శవపరీక్షల నిమిత్తం మృతదేహంను జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ద్విచక్రవాహనదారుడు వాహనంను సంఘటనా స్థలంలో వదిలేసి పరార్ అయినట్లు బాధితులు తెలిపారు.

## ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే కఠిన చర్యలు



**పులివెందుల, జూలై 30, ప్రభాతవార్త ః**

ప్లాస్టిక్ కవర్లను ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, కమిషనరు నరసింహారెడ్డిలు హెచ్చరించారు. పులివెందులలో ఆదివారం పలు దుకాణాలను వారు తనిఖీలు చేశారు. చికెన్, మటన్ కోసం వచ్చే వారు ఇళ్ల నుండి క్యారీలు తెచ్చుకుంటే రూ.20 తగ్గింపు ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మానవత సేవలు విస్తృతం చేయాలి



**వేంపల్లె, జూలై 30, ప్రభాతవార్త ః**

సమాజంలోని అనాథలు, అభాగ్యుల అవసరాల నిమిత్తమై వారికి అండగా నిలుస్తూ.. మానవత సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అంతేకాకుండా వాటి సేవలు విస్తృతంగా చేపట్టాలని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వేంపల్లె మండల శాఖ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఆ సంస్థ సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, నూతన కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయన మాసాంతర సమావేశం నిర్వహించారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన జాతీయ కీర్తిపతాక అవార్డు గ్రహీత, భవిత దివ్యాంగుల కేంద్రం ఐఈఆర్టీ యశోధను శాలువ, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కొబ్బరి దివిటీల మధ్య గంధపు పీరు మెరవని



**చిన్నమండెం, జూలై 30ప్రభాతవార్త:**

చిన్నమండెం మండల కేంద్రంలో హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా జరిగే మొహరం ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి కొబ్బరి దివిటిల మధ్య గంధపు పీరు మెరవని వేలాది మంది జనసమొహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది పాల్గొని చిన్నమండెం జనసముద్రంగా మారింది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాష్ట్రషానికి ప్రత్యేక హోదా సాధాన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి



**కడప వైద్యవిభాగం, జులై 30, ప్రభాతవార్త:**

రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సాధించుకోవాల్సిన అవసరాన్ని గుర్తించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిబాబు అన్నారు. కడప నగరంలోని వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో జై ఆంధ్ర ఉద్యమ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన కారణంగా అన్ని విధాలా నష్టపోయిన రాష్ట్రం గురించి ఆలోచించే నాథుడేలేకపోయాడన్నారు. అన్ని రాజకీయ పార్టీలతో పాటు ఉద్యోగ సంఘాల నేతలు సైతం రాష్ట్రానికి మేలు చేసే అంశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వేతన, పీఆర్సీ సమస్యలపై రోడ్డెక్కే ఉద్యోగులు ఉద్యోగ సంఘాల నాయకులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక హోదా సాధనకు కృషి చేయాల్సిన అవసరాన్ని విస్మరించడం బాధాకరమన్నారు. సీఎం జగన్ వైఖరి కూడా ఏమాత్రం సరికాదన్నారు. ఇప్పటికైనా పార్టీలు, వర్గాలు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ప్రత్యేక హోదా సాధనకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప జై ఆంధ్ర జేఏసీ ఛైర్మన్ ఒర్సు వీరభాస్కర్, ఎంఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి, ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ జావలక్, ఏపీడీ ఎస్‌వై రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్, బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, వివిధ అన్ని కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు, మేధావులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు కొనసాగిస్తాం

### – నూతన అధ్యక్షులు లయన్ పోతుల వెంకటరామిరెడ్డి

**కడప వైద్యవిభాగం, జులై 30, ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య సేవలు కొనసాగిస్తామని నూతన అధ్యక్షులు లయన్ పోతుల వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం పాత బస్టాండులోని పోతుల ట్రావెల్స్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్యలో చేరామన్నారు. తాను చేసిన సేవా కార్యక్రమాలను చూసి ఈ ఏడాదికి అధ్యక్షులుగా చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. తనపై సభ్యులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. కేవలం వైద్య శిబిరాలే కాకుండా విద్య, ఆరోగ్యం, అనాథలు, అభాగ్యులు, భవన కార్మికులకు చేయూతనిచ్చే సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. దశల వారీగా అవసరమైన అన్ని వర్గాలకు సేవా కార్యక్రమాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. అనంతరం కార్యదర్శి లయన్ కొండూరు జనార్దన్ రాజు మాట్లాడుతూ రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ద్వారా పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడు లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్యలో భాగస్వాములు అవుతున్నామని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందిస్తామని చెప్పారు. అందరూ సహకరించాలని కోరారు. తదుపరి బీసీ కార్పొరేషన్ ఈడీ డా.వల్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని తెలిపారు.